జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php

ప్రజాపాలన

నిజాయితీ, నిబద్ధతతో జర్నలిస్టుగా పనిచేయాలనుకొంటున్నారా?

మీ ఏరియాలోని ప్రజల సమస్యలను మీ కలం ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్లాలి అనుకుంటున్నారా ?ఇంకెందుకు ఆలస్యం మీ ఏరియాకు మీరే రిపోర్టర్...

రండి ..ప్రజాపాలన దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది

వివరాలకు సంప్రదించండి 8886022523

సంపుటి 7 సంచిక 114 | హైదరాబాద్, జులై 08 శనివారం 2023 | 8 పేజీలు | వెల : 5.00

# ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్‌లో మంటలు

## షార్ట్‌సర్క్యూట్‌తో 5 బోగీలు దగ్ధం

యాదాద్రి : యాదాద్రి జిల్లాలో శుక్రవారం ఉదయం ఫలక్‌నుమా సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌లో అగ్నిప్రమాదం సంభవించింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా బోగీలో మంటలు చెలరేగి మొత్తం 5 బోగీలకు ఒక్కసారిగా వ్యాపించాయి. ప్రయాణీకులంతా రైలు నుండి కిందికి దిగిపోవడంతో పెనుప్రమాదం తప్పింది.



**5 బోగీలు దగ్ధం...**

తొలుత ఎస్ 4, ఎస్ 5 బోగీల్లో దట్టమైన పొగలు వస్తున్నట్లు గుర్తించిన సిబ్బంది వెంటనే లోకోపైలట్‌కు సమాచారం అందించారు. దీంతో రైలును పగిడిపల్లి-బొమ్మాయిపల్లి మధ్య ఆపేశారు. భయాందోళనలతో ప్రయాణికులంతా రైలు నుండి కిందికి దిగిపోయారు. ఈ ఘటనలో 5 బోగీలు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలుకాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంఘటన స్థలికి చేరుకున్న రైల్వే సిబ్బంది బోగీల మధ్య లింక్‌ను వేరు చేసి, రైలును ముందుకు తీసుకెళ్లారు. రైల్వే అధికారులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. అగ్నిమాపక యంత్రాల సాయంతో మంటలను ఆర్పేందుకు ప్రయత్నిస్తున్నారు.

**రైలులో 1500 మంది ప్రయాణికులున్నారు...**

ఈ రైలులో దాదాపు 1500 మంది ప్రయాణికులు ఉన్నారు. అయితే ఈ ప్రమాదంలో ఇప్పటి వరకు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ఈ ప్రమాదంపై రైల్వే అధికారులు దర్యాప్తు చేస్తున్నారు. ఫలక్ నుమా ఎక్స్‌ప్రెస్ రైలు గంటకు 80 నుండి 100 కి.మీ వేగంతో ప్రయాణిస్తుంది. భువనగిరి సమీపంలో రైలు వేగాన్ని తగ్గించడంతో మంటలను గుర్తించారు. ఈ రైలులోని ఎస్3, ఎస్4, ఎస్5, ఎస్6 కోచ్‌లు దగ్ధమైనట్లు సమాచారం.

**ఘటనా స్థలానికి చేరుకున్న దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్...**

ఈ ప్రమాదంపై సమాచారం అందుకున్న వెంటనే దక్షిణ మధ్య రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ వెంటనే ఘటనాస్థలికి చేరుకొని పరిశీలన చేపట్టారు. ఫలక్‌నుమా ఎక్స్ ప్రెస్ హౌరా నుంచి సికింద్రాబాద్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. మరో గంటలో ప్రయాణికులు గమ్యస్థానానికి చేరుకుంటారనగా ఈ ప్రమాదం జరిగింది. మంటలు ఇతర బోగీలకు వ్యాపించే చోట బోగీల మధ్య ఉన్న లింక్‌ను తొలగించారు. దీంతో ఇతర బోగీలకు మంటలు వ్యాపించకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకున్నారు.

# కాంగ్రెస్‌లో వర్గపోరు..

## గాంధీ భవన్ వేదికగా ఆందోళనలు



**కాంగ్రెస్ పార్టీలో అంతర్గత స్వేచ్ఛ మితిమీరిపోతోంది. ఒకవైపు కొత్త కొత్త లీడర్లను ఇతర పార్టీల నుంచి చేర్చుకుంటూ జోష్ పెంచుతుంటే.. మరోవైపు నియోజకవర్గంలో వర్గపోరుతో ఆందోళనలు జరుగుతున్నాయి. ఇవి అటు తిరిగి, ఇటు తిరిగి రాష్ట్ర రాజధానిలోని గాంధీభవన్ వేదికగా మరింత ఉద్రిక్తలకు దారితీస్తున్నాయి. నిన్న మునుగోడు నియోజకవర్గానికి చెందిన నమన్య గాంధీవన్‌కు చేరుకోగా, ఇవ్వాల గజ్వేల్ నియోజకవర్గానికి చెందిన కొంతమంది గాంధీభవన్ వేదికగా ఆందోళనకు దిగారు. దీంతో పార్టీలో ఏం జరుగుతుందో తెలియక కార్యకర్తలు తికమకపడుతున్నారు.**

హైదరాబాద్: కాంగ్రెస్ పార్టీలో వర్గపోరు బయటపడుతోంది. నల్గొండ జిల్లాలోని మునుగోడు నియోజకవర్గంలో మండల కమిటీ నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందని ఆ పార్టీ నేత పాల్వాయి స్రవంతి వర్గం ఆరోపిస్తూ ఆందోళనకు దిగింది. ఇక.. సిద్దిపేట జిల్లాలోని గజ్వేల్ నియోకవర్గంలో నర్సారెడ్డికి బాధ్యతలు అప్పగించడంపై కొంతమంది నేతలు, కార్యకర్తలు గాంధీభవన్ వేదికగా నిరసనకు దిగారు. దీంతో శుక్రవారం గాంధీభవన్ వద్ద ఒకింత ఉద్రిక్త వాతావరణం నెలకొంది. **(మిగతా 2లో..)**



## 24న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌ను ప్రారంభించనున్న సీఎం కేసీఆర్

హైదరాబాద్ : ఈ నెల 24వ తేదీన సూర్యాపేట జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాయాలన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రారంభించనున్నారు. అదే రోజున జిల్లా ఎస్పీ కార్యాలయాన్ని కూడా ప్రారంభించనున్నారు. వీటితో పాటు, నూతనంగా నిర్మించబడిన మెడికల్ కాలేజీ భవనాన్ని, ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌ను సీఎం కేసీఆర్ ప్రారంభిస్తారు. అనంతరం సూర్యాపేటలో ఏర్పాటు చేసే బహిరంగ సభలో ముఖ్య అతిథిగా సీఎం కేసీఆర్ పాల్గొని ప్రసంగించనున్నారు.

## మరో రెండు వందేభారత్ రైళ్లను ప్రారంభించిన మోడీ



గోరఖ్‌పూర్ : ప్రధాని నరేంద్రమోడీ శుక్రవారం ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్‌లో మరో రెండు వందేభారత్ రైళ్లను ప్రారంభించారు. గోరఖ్‌పూర్ - లక్నో వందేభారత్ ఎక్స్‌ప్రెస్, జోధ్‌పూర్ అహ్మదాబాద్ (సబర్మతి) వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లను జెండా ఊపి మోడీ ప్రారంభించారు. దీంతో దేశవ్యాప్తంగా వందే భారత్ రైళ్ల సంఖ్య 25కి చేరిందని కేంద్ర ప్రభుత్వ అధికారిక ట్వీట్‌లో పేర్కొంది.కాగా, గోరఖ్‌పూర్ – లక్నో వందేభారత్ ఎక్స్‌ప్రెస్ బాబా గోరఖ్‌నాథ్, లార్డ్ రామ్, అయోధ్య, నవాబ్స్ నగరాల మీదుగా లక్నోకి కలుపుతుంది. వీటితోపాటు 15వ శతాబ్దపు ఆధ్యాత్మిక కవి కబీర్ పట్టణం, సిద్ధార్థనగర్, సంత్ కబీర్‌నగర్ వంటి పర్యాటక ప్రదేశాలకు వెళ్లే ప్రయోజనం ఉంది. ఇక జోధ్‌పూర్ –సబర్మతి వందేభారత్ ఎక్స్‌ప్రెస్ రాజ్‌పుతానా, అహ్మదాబాద్ నగరాలకు కనెక్టివిటీ ఉంది. ఈ రైలు మార్గంలో పాలి, అబు రోడ్, పాలన్‌పూర్, మెహసానా నగరాలను కలుపుతుంది.

## త్వరలోనే 'టెట్'..

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం



హైదరాబాద్ : నిరుద్యోగులకు శుభవార్త. బీఈడీ, డీఈడీ కోర్సులు పూర్తి చేసి టీచర్ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. తెలంగాణలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేసేందుకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) నిర్వహించాలని మంత్రి వర్గ ఉప సంఘం నిర్ణయించింది. చివరిసారిగా గతేడాది జూన్ 12న విద్యాశాఖ టెట్ నిర్వహించిన విషయం తెలిసిందే. విద్యాశాఖలో సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలతో పాటు టీచర్ పోస్టుల భర్తీ, మన ఊరు-మన బడి పురోగతిపై చర్చించేందుకు మంత్రి వర్గ ఉపసంఘం శుక్రవారం భేటీ అయింది. విద్యాశాఖమంత్రి సబితా ఇంద్రారెడ్డి అధ్యక్షతన హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రులు హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సత్యవతి రాథోడ్, ఇంద్రకరణ్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి సహా విద్యాశాఖ ఉన్నతాధికారులు హాజరయ్యారు. వివిధ అంశాలపై చర్చించిన మంత్రి వర్గ ఉప సంఘం మరోసారి భేటీ కావాలని నిర్ణయించింది.

## ప్రధాని పర్యటనను బహిష్కరిస్తున్నాం: కేటీఆర్




హైదరాబాద్: తెలంగాణ పుట్టుకనే అవమానించిన వ్యక్తి ప్రధాని మోడీ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణపై వ్యతిరేకతను నరనరాన జీర్ణించుకున్నారని విమర్శించారు. ఏ మొహం పెట్టుకొని తెలంగాణకు వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మంత్రులు జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్‌తో కలిసి మంత్రి కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. విభజన హామీలను ప్రధాని మోడీ ఒక్కటి కూడా నెరవేర్చలేదని మంత్రి కేటీఆర్ అన్నారు. గుజరాత్‌కు రూ.20 వేల కోట్లతో కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చారని, తెలంగాణకు కేవలం రూ.521 కోట్ల నిధులు ఇవ్వడం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ పట్ల ప్రధాని మొసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రేపటి మోడీ పర్యటనను తామంతా బహిష్కరిస్తున్నామని చెప్పారు. గిరిజన యూనివర్సిటీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ హామీ ఏమైందని నిలదీశారు.

## విపక్షాలు కులమతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నాయి: హరీశ్‌రావు



హైదరాబాద్: బిఆర్ఎస్ సర్కారు న్యూట్రిషన్ పాలిటిక్స్ చేస్తే.. విపక్షాలు పార్టిషన్ పాలిటిక్స్ చేస్తున్నాయని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. కులమతాల పేరుతో విభజన రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. వేతనం పెంచాలని కోరిన ఆశా వర్కర్లను గుర్రాలతో తొక్కించిన చరిత్ర కాంగ్రెస్‌ది అని వ్యాఖ్యానించారు. జీహెచ్ఎంసీ పరిధిలో కొత్తగా రిక్రూట్ అయిన 1500 మందికి పైగా ఆశా వర్కర్లకు శిల్పకళావేదికపై మంత్రి అపాయింట్‌మెంట్ ఆర్డర్లను అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు."దేశంలోనే ఆశా వర్కర్లకు అత్యధిక వేతనం తెలంగాణలోనే ఇస్తున్నాం. ప్రతిపక్షాలు నరం లేని నాలుక అన్నట్లుగా వ్యవహరిస్తున్నాయి. ప్రధాని మోడీ సొంత రాష్ట్రంలో సైతం ఆశాలకు వేతనాలు అంతంతమాత్రమే. ఈ నెల నుంచి ఆశాలకు ఇచ్చే స్మార్ట్ ఫోన్ బిల్లులను సైతం ప్రభుత్వమే చెల్లిస్తుంది. పేదల సంక్షేమమే లక్ష్యంగా సిబ్బంది పనిచేయాలి. వైద్య సిబ్బంది దేవతల్లా కనిపిస్తారు. ప్రభుత్వాసుపత్రుల పట్ల ప్రజల్లో భరోసా పెరిగింది. దాన్ని నిలబెట్టుకోవాలి" అని హరీశ్‌రావు అన్నారు.



# కాంగ్రెస్‌లో వర్గపోరు..

(మొదటి పేజీ తరువాయి)

**మరింత ముదిరిన మునుగోడు పంచాయితీ..**

కాంగ్రెస్‌లో మునుగోడు పంచాయతీ చర్చనీయాంగా మారింది. గాంధీ భవన్‌లో మునుగోడు నియోజకవర్గానికి చెందిన నేతలు ఆందోళనకు దిగారు. మండల కమిటీల నియామకాల్లో తమకు అన్యాయం జరిగిందని పాల్వాయి స్రవంతి వర్గం ఆరోపిస్తోంది. ఈ క్రమంలో తన వర్గానికి చెందిన నేతలతో స్రవంతి గాంధీభవన్‌కు వెళ్లారు. టీపీసీసీ చీఫ్ క్యాబిన్‌లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా.. ఆమె అనుచరులను సిబ్బంది అడ్డుకున్నారు. స్రవంతిని మాత్రమే లోపలికి అనుతించడతో నేతలు ఆందోళనకు దిగారు.

మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గంలో మండల కమిటీల అధ్యక్షుల నియామకంలో చలిమెల కృష్ణారెడ్డి వర్గానికే ప్రాధాన్యం ఇచ్చారని పాల్వాయి స్రవంతి ఆరోపించారు. మండల కమిటీల్లో తమ వర్గానికి చెందిన నేతలకు ప్రాధాన్యం ఇవ్వకపోతే ఎలా పనిచేయాలని ఆమె ప్రశ్నించారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. దీంతో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క జోక్యం చేసుకున్నారు. ఈ విషయంలో తగిన పరిష్కారం ఆలోచిస్తామని సర్దిచెప్పే ప్రయత్నం చేసినట్టు తెలుస్తోంది.

## రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా సాయిచంద్ భార్య

హైదరాబాద్ : రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ చైర్‌పర్సన్‌గా వేద రజనిని ప్రభుత్వం నియమించింది. ఆ సంస్థ చైర్మన్‌గా ఉన్న గాయకుడు సాయిచంద్.. ఇటీవలే గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సాయిచంద్ భార్య రజనికే ఆ పోస్టును ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. కేసీఆర్ ఆదేశాల మేరకు సాయిచంద్ భార్య రజనిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.సాయిచంద్ కుటుంబానికి రూ. కోటిన్నర ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. ఈ మొత్తాన్ని తమ పార్టీకి చెందిన ప్రజాప్రతినిధుల ఒక నెల వేతనం నుంచి సమకూరుస్తున్నట్లు కేటీఆర్ వెల్లడించారు.సాయిచంద్ 1984, సెప్టెంబరు 20న తెలంగాణ రాష్ట్రం, వనపర్తి జిల్లా, అమరచింత గ్రామంలో వెంకటరాములు, మణెమ్మ దంపతులకు జన్మించాడు. ఆయన అమరచింతలో పదో తరగతి, ఆత్మకూరులో ఇంటర్, హైదరాబాద్‌లో డిగ్రీ, ఉస్మానియా యూనివర్సిటీలో పీజీ పూర్తి చేశాడు. సాయిచంద్‌కు ఉస్మానియా యూనివర్సిటీలో పరిచయమైన రజనీని 2012లో ప్రేమ వివాహం చేసుకున్నాడు. వారికి కుమారుడు చరీష్ (చెర్రీస్), కుమార్తె నది ఉన్నారు.

# హైదరాబాద్ ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సృజన సెంటినరీ ఇయర్ ఇన్స్టాలేషన్ కార్యక్రమం...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి):ఇన్నర్ వీల్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సృజన సెంటినరీ ఇయర్ ఇన్స్టాలేషన్ కార్యక్రమము డిడి కాలనీలోని లైబ్రరీ హాల్లో ఘనంగా నిర్వహించారు. 2023-24 సంవత్సరానికి గాను శ్రీమతి పి సుమతి ప్రెసిడెంట్ గా పి సుమతి సెక్రటరీగా,టి లక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. వీరితోపాటు ఐపిపి సిద్దికా బేగం, వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి జ్యోతి, ట్రెజరర్ ఎం రాజలక్ష్మి, ఐఎస్ఓ విభ , ఎడిటర్ సుధా కూడా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి భాగ్ అంబర్పేట్ కార్పొరేటర్ శ్రీమతి పద్మా వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా, శ్రీమతి పద్మ శర్మ పాస్ట్ అసోసియేషన్ ట్రెజరర్,స్నేహ గ్రూప్ హెచ్ ఆర్ అండ్ ఎడ్మిన్ గౌరవ అతిథిగా విచ్చేశారు. ఈ కార్యక్రమంలో ఆరుగురు మెరిట్ స్టూడెంట్స్ కి బాల భాస్కర క్యాష్ అవార్డ్స్, ఇరువురికి స్పైనల్ కార్డ్ సపోర్టివ్ వీల్ చైర్స్ డొనేట్ చేశారు. డాక్టర్స్ డే పురస్కరించుకొని సీనియర్ మోస్ట్ డాక్టర్స్ గైనకాలజిస్ట్ శ్రీమతి ని , డెర్మటాలజిస్ట్ లక్ష్మీ గారిని సత్కరించారు..ముఖ్యఅతిథిగా పాల్గొన్న కార్పొరేటర్ పద్మా వెంకట రెడ్డి మాట్లాడుతూ స్త్రీలు ఈ విధంగా సమాజసేవలో పాల్గొనడం చాలా సంతోషాన్నిస్తుందని, రాజకీయంగా వేము ఎన్నో చేస్తాము కానీ సామాజికంగా కేవలం సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వచ్చిన వారందరినీ అభినందించారు. అంతేకాకుండా భవిష్యత్తులో జరిగే కార్యక్రమాల్లో తాను కూడా తన వంతు సహాయాన్ని అందిస్తానని మాట ఇచ్చారు. గౌరవ అతిథి పద్మాశర్మ మాట్లాడుతూ 33 సంవత్సరాల ఇన్నర్ వీల్ ప్రస్థానం గురించి, ఇన్నర్ వీల్ చేస్తున్న అనేక కార్యక్రమాల గురించి వివరించారు.







నూతనంగా పదవి బాధ్యత స్వీకరించిన అధ్యక్షురాలు సుమతి మాట్లాడుతూ సెంటినరీ ఇయర్లో అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించడం ఎంతో గర్వంగా ఉందని తెలియజేశారు ,అలాగే సంవత్సరం అంతా చేయబోయే కార్యక్రమాల్లో క్లబ్ సభ్యుల సహకారాన్ని కోరారు. సుమతి మనవరాలు రాధా సాయి ఈ సంవత్సరం చేయబోయే ఏదైనా ఒక మెగా ప్రాజెక్ట్ కోసం మూడున్నర లక్షల చెక్కుని అందజేశారు. ఈ కార్యక్రమంలో PPs జి వసంతలక్ష్మి, G.రమాదేవి, PDC జానకి మోహన్, హైదరాబాదులోని ఇతర క్లబ్స్ అధ్యక్షులు, సృజన సభ్యులు, అతిథులు పాల్గొన్నారు. విచ్చేసిన వారు 2022-23 అధ్యక్షురాలు సిద్దికా బేగం నిర్వహించిన సేవా కార్యక్రమాలను కొనియాడారు. కార్యక్రమం వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి జ్యోతి వందన సమర్పణతో ముగిసింది తదనంతరం సభ్యులు లైబ్రరీ హాల్లో ప్లాంటేషన్ మరియు జీరో వేస్టేజ్ ఓత్ తీసుకున్నారు. కార్యక్రమం ఆద్యంతము సేవా కార్యక్రమాలతో స్నేహపూరిత వాతావరణంలో అందరిని అలరించింది.

# రాష్ట్రాలకు ఒకేసారి ఎన్నికలు

2023 ఎండింగ్‌లో అయిదు (తెలంగాణ, మిజోరం, రాజస్థాన్, మధ్య ప్రదేశ్, చత్తీస్‌గఢ్), వచ్చే సంవత్సరం లోక్‌సభ ఎన్నికలతోపాటు నాలుగు (సిక్కిం, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, అరుణాచల్‌ప్రదేశ్), 2024 చివరిలో మరో మూడు (హర్యానా, మహారాష్ట్ర, జార్ఖండ్) రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి వుంది. అంటే ఏడాది వ్యవధి (నవంబర్ 2023-నవంబర్ 2024 మధ్య) మొత్తం 12 రాష్ట్రాల అసెంబ్లీలకు ఎన్నికలు జరుగుతాయి. కేంద్రం ఒకవైపు జమిలి ఎన్నికల ఆలోచన చేస్తోంది. వీటిలో ఏడు రాష్ట్రాలు పెద్దవి, మిగిలిన అయిదు చిన్న రాష్ట్రాలు. ఈ రాష్ట్రాలలో మెరుగైన ఎంపీ సీట్లు సాధించడం బీజేపీకి అత్యంత అవసరంరాజకీయాల్లో ఎప్పుడు ఏం జరుగుతుందో చెప్పలేం. తాజాగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఢిల్లీ యాత్రకు వెళ్ళిన నేపథ్యంలో ఏపీలో అసెంబ్లీకి ముందస్తు ఎన్నికలు రావచ్చని, తెలంగాణ సహా అయిదు రాష్ట్రాల ఎన్నికలతోపాటే ఏపీ అసెంబ్లీ ఎన్నికలు జరగవచ్చన్న ఊహాగానాలు సడన్‌గా మొదలయ్యాయి. ఒకరోజు పర్యటనకు ఢిల్లీ వెళ్ళిన సీఎం వైఎస్ జగన్.. ముందుగా కేంద్ర హోం మంత్రి అమిత్ షాని కలిశారు. ఆ తర్వాత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో గంటకు పైగా భేటీ అయ్యారు. ఆ తర్వాత కాసేపు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో కూడా సమావేశమయ్యారు. అయితే, మోదీని కలిసి బయటికి వచ్చిన కాసేపటికే ఏపీలో ముందస్తు ఎన్నికలు జరిపించాల్సిందిగా నరేంద్ర మోదీని ఏపీ సీఎం కోరారంటూ జాతీయ మీడియాలో ఓ లీకేజీ వచ్చింది. దీన్ని ఓ జర్నలిస్టు ట్వీట్ చేయడంతో హడావిడి మొదలైంది. ట్వీట్ ఆధారంగా తెలుగు న్యూస్ ఛానల్స్ బ్రేకింగ్ న్యూస్ ప్రారంభించాయి. అయితే కాసేపటికే ఏపీలో ముందస్తు యోచన లేదంటూ జగన్ వెంటే ఢిల్లీ పర్యటనలో వున్న వైసీపీ ఎంపీ మిధున్ రెడ్డి మీడియా ప్రతినిధులకు కాల్ చేసి మరీ చెప్పారు. మరి ఏ నిప్పు లేకుండానే ఈ పొగ బయటికి వచ్చిందా ? అసెంబ్లీని ముందుగానే రద్దు చేసి, అయిదు రాష్ట్రాల ఎన్నికలతోపాటు ఎన్నికలకు వెళ్ళాలని ఏపీ సీఎం జగన్ మదిలో వుందా? లేదా ? లేకుండానే ఈ లీకేజీ ఎలా వచ్చింది? ఈ అంశాలు కాసేపు గందరగోళం కలిగించాయి. ఎందుకంటే అధినేతల అంతరంగాన్ని వారు తమ దగ్గరి వారితో మీడియాకు లీకు చేయిస్తేనేగానీ నిజం వెలుగులోకి రాదు. నిజానికి ఏపీలో ముందస్తు వుండొచ్చన్న ఊహాగానాలు రావడం ఇదే మొదటి సారి కాదు. గత ఆరు నెలలుగా ఈ మేరకు ఏదో ఒక పత్రిక కథనాలు రాస్తూనే వుంది. అయితే తాజాగా జగన్, మోదీ భేటీ తర్వాత ఈ మేరకు లీకేజీ రావడం యాదృచ్ఛికమైతే కాదు. ఎందుకంటే జాతీయ స్థాయిలో బీజేపీ వ్యూహ రచన కర్నాటక ఎన్నికల ఫలితాల తర్వాత మారింది. ఇటీవల విపక్షాలు కొత్తగా కూటమి కట్టేందుకు పాట్నాలో భేటీ నిర్వహించడం, దానికి 17 పార్టీలు హాజరు కావడం, మలి విడత సమాలోచనలు బెంగళూరు సిటీలో జులై 17, 18 తేదీలలో జరపనున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ పంథా మార్చిందనే చెప్పాలి. కొత్త ఆలోచనలు అమలు చేయడం ప్రారంభించింది. తెలుగు రాష్ట్రాల్లో అధికారంలో వున్న పార్టీలతో కూడా బీజేపీ వ్యవహార శైలిలో మార్పు వచ్చినట్లు కనిపిస్తోంది. మే నెల కంటే ముందు తెలంగాణలో బీజేపీ, బీఆర్ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం పతాక స్థాయిలో వుండింది. కానీ గత రెండు నెలలుగా ఈ రెండు పార్టీల మధ్య మాటల మంటలు గతంలోలాగా లేవు. అధికార బీఆర్ఎస్ కీలక నేతలు కాంగ్రెస్ పార్టీపై విరుచుకుపడుతున్నారు. అడపాదడపా కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శిస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, టీ.సర్కార్‌లో నెంబర్ టూ కేటీఆర్, ఆర్థిక మంత్రి హరీశ్ రావు.. కాంగ్రెస్ పార్టీని దుయ్యబడుతున్నారు. అటు ఏపీలో టీడీపీ, జనసేన పార్టీలతో బీజేపీ ఫ్రెండ్షిప్ ఖాయమన్న ప్రచారం కూడా సడన్‌గా ఆగిపోయింది. వైసీపీకే అక్కడ బీజేపీ కేంద్ర నాయకత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్లు కనిపిస్తోంది. రెండు తెలుగు రాష్ట్రాలలో అధికార పార్టీల పట్ల కేంద్రంలో అధికారంలో వుంటూ మూడోసారి అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్న భారతీయ జనతా పార్టీ వైఖరి మెతకగా మారడం కచ్చితంగా యాదృచ్ఛికమైతే కాదు. దీని వెనుక సుదీర్ఘ వ్యూహం వుండొచ్చని రాజకీయ విశ్లేషకులు టీవీ డిబేట్లలో అభిప్రాయపడుతుండడం బీజేపీ వైఖరిని లోతుగా విశ్లేషించాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది.. ఈక్రమంలో 2024 ఏప్రిల్, మే నెలలో జరగాల్సిన లోక్‌సభ ఎన్నికలను కాస్త ముందుకు అంటే రెండు, మూడు నెలల ముందుకు జరిపితే.. దానికి కేంద్ర ఎన్నికల సంఘం కూడా సానుకూలంగా స్పందిస్తే.. 9 రాష్ట్రాల అసెంబ్లీలతోపాటు లోక్‌సభ ఎన్నికలకు వెళ్ళే అవకాశం వుంటుంది. 2024 ఎండింగ్‌లో ఎన్నికలు జరగాల్సిన మూడు రాష్ట్రాలలో మహారాష్ట్ర, హర్యానాల్లోను బీజేపీ ప్రభుత్వాలే వున్నాయి. సో.. బీజేపీ జాతీయ నాయకత్వం గనక జమిలి ఎన్నికలను ప్లాన్ చేస్తే ఆ రెండు రాష్ట్రాలు కూడా అసెంబ్లీలను రద్దు చేసి.. 2024 జనవరి, ఫిబ్రవరిలలో ఎన్నికలకు రెడీ అవ్వొచ్చు. ఇక బీజేపీతో వైరమున్న జార్ఖండ్ ముక్తి మోర్చా ఆ రాష్ట్రంలో ముందస్తుకు ఏ మేరకు సహకరిస్తుందో ఇప్పుడే చెప్పలేం. కానీ 11 రాష్ట్రాలు ముందుకొచ్చినపుడు జార్ఖండ్ సీఎం హేమంత్ సొరేన్ కూడా ముందుకు వచ్చే అవకాశాలు లేకపోలేదు. ఈ లెక్కన మినీ జమిలి ఎన్నికల వ్యూహంలో భాగంగా బీజేపీ హైకమాండ్ వ్యూహాత్మకంగా ముందుకు వెళుతున్నట్లు కూడా భావించవచ్చు. దేశవ్యాప్తంగా సడన్‌గా జమిలి ఎన్నికలను ప్లాన్ చేస్తే ఆ ప్రయోగం వికటించే అవకాశాలు వున్నాయి. దాంతో కేంద్రంలో మూడోసారి అధికారంలోకి రావడం కూడా అంత ఈజీ కాదు. ఈక్రమంలోనే మినీ జమిలి ఎన్నికలను 2024 జనవరి, ఫిబ్రవరిలో వచ్చేరకంగా ప్రధాని మోదీ, అమిత్ షా ప్లాన్ చేస్తున్నారేమో అనిపిస్తోంది. ఏపీ ముందస్తుపై వచ్చిన లీకేజీ కూడా వైసీపీ నుంచి వస్తే ఆ వెంటనే దానికి ఖండించే వారు కాదు. ఆ లీకేజీ బీజేపీ వైపు నుంచి వచ్చిందా అన్న అనుమానాలు కూడా వినిపిస్తున్నాయి. మినీ జమిలి ఎన్నికలు జరిగితే కాంగ్రెస్ పార్టీతో నేరుగా తలపడే రాష్ట్రాలలో ఒకరకమైన వ్యూహం, థర్డ్ పార్టీతో తలపడే రాష్ట్రాలలో ఇంకోరకం వ్యూహాన్ని కమలనాథులు అవలంభించే సంకేతాలున్నాయి. అందులో భాగంగానే తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ పట్ల, ఏపీలో వైఎస్సార్సీపీ పట్ల బీజేపీ వైఖరి మారి వుండొచ్చు. ఇక్కడ ఇంకో అంశాన్ని కూడా చెప్పుకోవాలి. మహారాష్ట్ర తరహా పాలిటిక్స్ బీహార్‌లోను మొదలైన సంకేతాలు కనిపిస్తున్నాయి. ఇదే జరిగితే ఆ రాష్ట్రంలో రాజకీయ సంక్షోభం ఏర్పడవచ్చు. దానిని సాకుగా చూపి అక్కడ కూడా అసెంబ్లీ రద్దు చేసి, ఎన్నికల దిశగా అడుగులు పడొచ్చు. అపుడు మినీ జమిలిలో 13వ రాష్ట్రంగా బీహార్ కూడా చేరుతుంది. ఇక గత నాలుగు సంవత్సరాలుగా రాష్ట్రపతి పాలనలో వున్న జమ్మూ కశ్మీర్‌లో ఇపుడు దాదాపు సాధారణ పరిస్థితులు నెలకొంటున్న నేపథ్యంలో మినీ జమిలిలో ఆ రాష్ట్రాన్ని కూడా కలిపే అవకాశాలున్నాయి. మొత్తమ్మీద ప్రాంతీయ పార్టీల కంటే కూడా జమిలి ఎన్నికల వ్యూహంతో కేంద్రంలోని బీజేపీ నాయకత్వమే ముందస్తు వ్యూహరచన చేస్తుందన్న సంకేతాలకు ఆస్కారమిస్తున్నాయి. ఈ మధ్యనే తెలంగాణ సహా అయిదు రాష్ట్రాల బీజేపీ అధ్యక్షులను మార్చడం, త్వరలో మరో ఆరు రాష్ట్రాల బీజేపీ యూనిట్ల ప్రెసిడెంట్లను మార్చబోతూ వుండడం మినీ జమిలి ఊహాగానాలకు బలం చేకూరుస్తున్నాయి.



## వైకుంఠధామాలలో నీటి సౌకర్యం కల్పించాలి: జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



మంచిర్యాల బ్యూరో, జూలై 7, ప్రజాపాలన :జిల్లాలోని పురపాలక సంఘాలు, గ్రామాలలో ఏర్పాటు చేసిన వైకుంఠధామాలలో నీటి సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ భగీరథ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం అన్ని పురపాలక సంఘాలు, గ్రామాలలో వైకుంఠధామాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ క్రమంలో జిల్లాలోని వైకుంఠధామాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని, ప్రతి వైకుంఠధామంలో నీటి వసతి ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా అంతరాయం లేకుండా శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, పైప్ లైన్లు దెబ్బతిన్న చోట యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి త్రాగునీటి సరఫరాను పునఃరుద్దరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ సి.ఈ. జ్ఞానకుమార్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్రావు, మిషన్ భగీరథ ఈ. ఈ.లు అంజన్ రావు, మధుసూదన్, డి.ఈ.లు, ఏ.ఈ.లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్విట్టర్ కు పోటీగా థ్రెడ్...

న్యూయార్క్, జూలై 7, :ట్విట్టర్ కు పోటీగా మెటా నుండి థ్రెడ్స్ అంటూ సరికొత్త యాప్ వచ్చింది. ఈ కొత్త ప్లాట్‌ఫారమ్ ను ప్రారంభించిన నాలుగు గంటల్లోనే 5 మిలియన్ల మంది డౌన్ లోడ్ చేసుకున్నారు. థ్రెడ్స్ యాప్ ను చూస్తే ఇంతకు ముందు ఎక్కడో చూశాం అనే భావన మనకు కలుగుతుంది. వాడితే.. ఇంతకు ముందు వాడాము అని అనిపిస్తుంది. ఎందుకంటే ఇది దాదాపు ట్విట్టర్ ను పోలి ఉంది. థ్రెడ్స్‌లో వెబ్ లింక్‌లు, ఫొటోలు, వీడియోలను, 500 వరకు వర్డ్స్‌ను పోస్ట్ చేయవచ్చు. థ్రెడ్స్ ను గూగుల్ ప్లే స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇప్పటికే మీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా వెరిఫైడ్ అయి ఉంటే థ్రెడ్స్ యాప్‌లోనూ అకౌంట్ ఆటోమేటిక్‌గా ధ్రువీకరించబడుతుంది. యాప్‌ను యాపిల్ స్టోర్ నుంచి సైతం ఉచితంగా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. థ్రెడ్స్ యాప్‌లో ఇన్ స్టాగ్రామ్ ఐడీతో లాగిన్ చేసుకోవచ్చు. థ్రెడ్స్ ట్విట్టర్ లాగే టెక్స్ట్ ఆధారిత సోషల్ మీడియా యాప్. ప్రస్తుతం ట్విట్టర్‌ను ఉపయోగిస్తున్న వారికి థ్రెడ్స్‌ను వాడడంలో పెద్దగా సమస్యలుండవని అంటున్నారు. అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా, జపాన్‌తో సహా 100 కంటే ఎక్కువ దేశాల్లో ఈ యాప్ అందుబాటులోకి వచ్చింది. థ్రెడ్స్ యాప్ కోసం డీ సెంట్రలైజ్డ్ సోషల్ మీడియా ప్రోటోకాల్ సంస్థ యాక్టివిటీ పబ్‌తో మెటా చేతులు కలిపింది. ఈ సంస్థ వెబ్ సర్వర్‌లకు వెబ్‌బ్రౌజర్‌లు యాప్ ఇంటర్ ఫేస్‌కు అనుసంధానం చేసేలా కార్యకలాపాలు నిర్వహిస్తుంది. జుకర్‌బర్గ్ సారధ్యంలోని మెటా సెలెక్టెడ్ సెలబ్రిటీలు, క్రియేటర్లు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లతో ప్రయోగాత్మకంగా ఈ యాప్‌ను కొన్ని నెలలుగా పరీక్షించినట్లు తెలుస్తోంది.

## సైదాపూర్ లో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం



సైదాపూర్ ప్రజా పాలన జూలై 07 : కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండల కేంద్రంలో బిజెపి నేతృత్వంలోని %చీణూ% ప్రభుత్వం రాహుల్ గాంధీ పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేపించాలనే దురుద్దేశంతో కోర్టులలో తప్పులు కేసులు పెట్టి వారి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేపించేలా ప్రజా వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నందుకు నిరసనగా, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా శుక్రవారం మోడీ దిష్టిబొమ్మలను దగ్ధం చేయాలని టిపిసిసి అధ్యక్షులు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపునివ్వడంతో, విజ్ఞప్తి మేరకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హుస్నాబాద్ హుజురాబాద్ ప్రధాన రహదారి పైన నిరసన తెలిపి అనంతరం నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మిట్టపల్లి కిష్టయ్య జిల్లా ఉపాధ్యక్షులు ఊస కోయిల రాఘవులు, మాజీ సర్పంచ్ సుధాకర్, మాజీ ఎంపీటీసీ సభ్యులు మండల కొమురయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ సింగిల్ విండో మాజీ డైరెక్టర్ అనగోని శ్రీనివాస్,బత్తుల లక్ష్మణ్, చల్లూరి రవీందర్ దాసరి సందీప్ రాజు, మీస బీరయ్య నాయకులు కాంగ్రెస్ పార్టీ అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాలలలో విద్యార్థుల హాజరు100 శాతం ఉండేలా చర్యలు

### గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్పాయి





ఆసిఫాబాద్ జిల్లా జూలై 7 (ప్రజాపాలన, ప్రతినిధి) : గిరిజన వసతి గృహాలు, పాఠశాలలలో విద్యార్థుల హాజరు100 శాతం ఉండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి చాహత్ బాజ్పాయి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి మణెమ్మతో కలిసి ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల వార్డెన్ లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ జిల్లాలోని గిరిజన వసతి గృహాలు, పాఠశాలలలో విద్యార్థులు పూర్తిస్థాయిలో హాజరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, ఏటిడబ్ల్యూఓ లు వసతి గృహాలను సందర్శించి విద్యార్థులకు అందించే మెనూ పరిశీలించి నివేదిక అందించాలని ఆదేశించారు. సి.ఆర్.టి. ల ఎంపిక ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలని, ఆశ్రమ పాఠశాలలలో కంప్యూటర్ తరగతులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని, మరమ్మతులు ఉంటే సరి చేసుకోవాలని తెలిపారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలలో 100 శాతం విద్యార్థులు ఉండేలా అధికారులు దృష్టి సారించాలన్నారు. విద్యార్థులకు కంప్యూటర్ పై కనీస జ్ఞానం అందించాలని,బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని తెలిపారు. త్వరలోనే డైట్ బిల్లుల చెల్లింపునకు చర్యలు తీసుకుంటామని, గిరిజన సంక్షేమ పాఠశాలలలో ఉపాధ్యాయుల హాజరు పై అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, వసతి గృహాల వార్డెన్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, విగ్రహ ప్రతిష్టాపన కై"బీసీ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



ఆసిఫాబాద్ జిల్లా జులై 6 (ప్రజాపాలన,ప్రతినిది) : మహాత్మ జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే, విగ్రహ ప్రతిష్టాపన కై బస్టాండ్ సమీపంలోని తెలంగాణ తల్లి విగ్రహం ప్రక్కన విగ్రహాలు నిర్మించుటకై మాలి సంక్షేమ సంఘం, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం జెండా ఆవిష్కరించారు. ఇదివరకు ఆదిలాబాద్ క్రాస్ రోడ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం, రోడ్డు రహదారి విస్తీర్ణం చేస్తున్న కారణంగా తెలంగాణ తల్లి విగ్రహం పక్కకు మార్చబడిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాది సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగోసే శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్నర్ రమేష్, గురుకులే మొగిలి, అదే బాబురావు, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మారుతి పటేల్, సెండే సోమేశ్వర్, గుర్నూలే మారుతి,తదితరులు పాల్గొన్నారు.

## కైలాసా దేశానికి ప్రధానిగా రంజిత..?

న్యూఢిల్లీ, జూలై 7, :మనదేశంలో ప్రజలకు దేవుళ్ళు అన్నా, దేవుళ్ళకు సంబందించిన ఏదైనా కూడా ఇట్లే నమ్మేస్తుంటారు.. అందుకే వీధికో గుడి దర్శనమిస్తుంది.. ఈ నమ్మకాన్నే కొందరు క్యాష్ చేసుకుంటున్నారు.. అది అడ్డు పెట్టుకొని కొందరు దొంగ బాబాలు విచ్చల విడిగా డబ్బులను సంపాదిస్తున్నారు.. మరికొందరు భక్తి ముసుగులో అక్రమాలకు, దారుణాలకు ఒడిగట్టారు.. అలాంటి వారి లిస్ట్ నిత్యానంద స్వామి పేరు మొదటగా వినిపిస్తుంది.. ఈ వివాదాస్పద ఆధ్యాత్మిక గురువురుకు సంబంధించిన రాసలీలల వీడియో 2010లో వెలుగులోకి రావడంతో దేశంలో ఒక్కసారిగా కలకలం చెలరేగింది. ఒకప్పటి హీరోయిన్ రంజితతో ఆయన ఏకాంతంగా కలిసున్న దృశ్యాలు అప్పటిలో ఎంతగా వైరల్ అయ్యాయో చూసే ఉన్నాం..అదంతా అబద్దమని, నేను అస్సలు మగాడినే కాదని స్వామి ఒక స్టేట్ మెంట్ ఇచ్చాడు.. అయినా ఎవ్వరు నమ్మలేదు.. అయితే అప్పటి నుంచి స్వామికి ఏదోక వివాదం తెర లేపుతుంది..అత్యాచారం, కిడ్నాప్ లాంటి కేసులు ఎదుర్కొంటూ 2019లో దేశం విడిచి పారిపోయాడు. ఆపై కొన్నాళ్లకు యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస దేశాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు ప్రకటించాడు. కానీ ఇంతవరకు ఈ కైలాస దేశం ఎక్కడుందనే స్పష్టత లేదు. తాజాగా ఈ దేశానికి తన ప్రియ శిష్యురాలు, మాజీ నటి రంజితను ప్రధానిని చేసినట్లు కోలీవుడ్ ఇండస్ట్రీలో వార్తలు వినిపిస్తున్నాయి..ఈమె 1992లో 'నాదోడి థెండ్రల్' తమిళ సినిమాతో రంగప్రవేశం చేసింది. కొంతకాలానికే స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. తమిళం పాటు తెలుగు, మలయాళం, కన్నడ సినిమాల్లో అగ్ర హీరోలతో కలిసి నటించింది. 1996లో ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో వచ్చిన 'మావిచిగురు' సినిమాకు ఉత్తమ సహాయనటిగా నంది అవార్డు అందుకుంది..సినిమా కేరీర్ పీక్స్ లో ఉండగానే పెళ్లి చేసుకుంది..నిత్యానంద మాయలో పడటంతో 2017లో భర్తకు విడాకు లిచ్చింది. నిత్యానంద ఆశ్రమానికి తన నివాసాన్ని షిఫ్ట్ చేసిన ఆమె 2013 చివర్లో ఆనందమయిగా పేరు మార్చుకుంది. రంజితతో పాటు ఆమె సోదరి కూడా భర్తకు విడాకులిచ్చి నిత్యానందతోపాటే తిరుగుతున్నారు.. మరి ఈ వార్తలో నిజమేంత ఉందో తెలియాల్సి ఉంది..

## పాపం... జాస్మిన్ కౌర్

న్యూఢిల్లీ, జూలై 7,:అత్యంత దారుణంగా హత్య చేశాడు. నిజాన్ని దాచి పెట్టాడు. తర్వాత అరెస్టై జైల్లో ఉన్నాడు. ఎట్టకేలకు నిజాన్నయితే ఒప్పుకున్నాడు. కానీ.. ఆ హత్య చేసిన తర్వాత డెడ్‌బాడీని ఎక్కడ పాతిపెట్టాడో కనిపెట్టడానికి పోలీసులకు చాలా రోజులు పట్టింది. ఆస్ట్రేలియాలో దారుణ హత్యకు గురైన జాస్మిన్ కౌర్ కేసులో ఇప్పుడు సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. తాజాగా ఆమెను పాతిపెట్టిన ప్లేస్‌ను గుర్తించిన పోలీసులు.. ఈ ఉన్మాద ఘటన జరిగిన తీరు చూసి షాక్ తిన్నారు.భారత సంతతి యువకుడు తారిక్‌జ్యోత్ తన ఎక్స్ గర్ల్‌ఫ్రెండ్‌ను అత్యంత కిరాతకంగా 2021లో హత్య చేశాడు. ఆమె కళ్లకు గంతలు కట్టి.. కాళ్లూచేతుల్ని కేబుల్స్‌తో కట్టేసి.. బతికుండగానే నిప్పంటించి.. సజీవంగానే పాతిపెట్టేశాడు. తన ప్రేమను కాదంది అనే ఒకే ఒక్క కారణంతో ఈ ఘోరానికి పాల్పడ్డాడు. ఈ హత్య ఫ్లిండర్స్ రేంజెస్ ప్రాంతంలో జరిగింది. జాస్మిన్ మిస్సింగ్‌పై విచారణ చేసిన పోలీసులు చివరికి తారిక్‌జ్యోత్‌పై అనుమానంతో అదుపులోకి తీసుకున్నారు. చివరికి అతనే నేరస్తుడని తేల్చారు. ఫిబ్రవరిలోనే నేరం రుజువైంది. తారిక్‌జ్యోత్ నేరం ఒప్పుకున్నాడు. కానీ ఆమెను పాతిపెట్టిన స్థలం కనిపెట్టేందుకు ఇన్ని రోజులు పట్టింది. ఆ ప్రాంతంలో నుంచి డెడ్‌బాడీ బయటకు తీసేప్పుడు ఎంత క్రూరంగా ఈ హత్య చేశాడో వెలుగు చూసింది.పంజాబ్‌కు చెందిన జాస్మిన్ నర్సింగ్ చదివేందుకు ఆస్ట్రేలియా వెళ్లింది. అక్కడే తారిక్‌జ్యోత్ పరిచయం అయ్యాడు. తర్వాత అతని వికృత ప్రవర్తన నచ్చక దూరం పెట్టింది. ఈ కసితో రగిలిపోయి ఈ ఘోరానికి పాల్పడ్డాడు. తమ కుమార్తె హత్యకు గురైందన్న బాధనుంచి ఆ కుటుంబం ఇంకా తేరుకోలేకపోతోంది. దాదాపు 100 సార్లు అతని ప్రేమను నిరాకరించినా వెంటపడి వేధించి చివరికి ప్రాణం తీశాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

## ధరణి దరఖాస్తులు పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలి


### చీఫ్ కమిషనర్ ల్యాండ్ ఫర్ రెవెన్యూ నవీన్ మిట్టల్

### హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్





ఆసిఫాబాద్ జిల్లా జూలై 7 (ప్రజాపాలన,ప్రతినిధి) : రాష్ట్రంలో నెలకొన్న భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారం పై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని చీఫ్ కమిషనర్ ల్యాండ్ ఫర్ రెవెన్యూ నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో జీవో నంబర్ 58, 59, ధరణి పోర్టల్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చీఫ్ కమిషనర్ ల్యాండ్ ఫర్ రెవెన్యూ మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకుని ఏండ్లుగా నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ జీవో నెంబర్ 58, 59 నిబంధనల మేరకు పట్టాలు మంజూరు చేయాలని తెలిపారు. ధరణి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు, జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ జీవో నెంబర్ 59 ప్రకారం ఇంటి నిర్మాణం చేసుకొని భూమి క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకొని ప్రభుత్వ రుసుము చెల్లించిన వారికి పట్టాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, జీవో నెంబర్ 58 క్రింద అర్హులైన లబ్ధిదారులను గుర్తించి పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు అధికారుల సమన్వయంతో కృషి చేస్తున్నామని, జూన్ మాసంలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో అన్ని శాఖల అధికారులు నిమగ్నమై ఉన్నందున కొన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నాయని తెలిపారు. ధరణిలో మిస్సింగ్, వాస్తవ విస్తీర్ణం కాకుండా ఎక్కువ, తక్కువ ఉన్నవాటిపై వచ్చిన దరఖాస్తులను పరిశీలించి రికార్డుల ఆధారంగా సవరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని, టి. ఎం. 33 లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి స్పాట్ బుక్ అయిన కేసులను వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ మోహన్, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 08, జులై 2023

# ఈ గడ్డకేం చేశావు మోదీ?

దేశ ప్రధాని నరేంద్ర మోదీ కాకతీయుల గడ్డపై అడుగుపెట్టనున్నారు. ఏవేవో ప్రారంభోత్సవాలు పెట్టుకున్నారు. వరంగల్ ప్రజానీకానికి ఉపయోగపడే ముచ్చట ఏమైనా చెప్పుతాడేమో వినాలని తెలంగాణ ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. భారతదేశ ఎన్నికల చరిత్రలో 'లెఫ్ట్ ఆఫ్ ద సెంటర్' ప్రభుత్వాల వరుస వైఫల్యాల తర్వాత దేశం సరైన నాయకుడికోసం సంఘర్షించింది. మొదటిసారి వాజపేయి నాయకత్వాన బీజేపీకి అధికారాన్ని ఇవ్వగా ఆ శూన్యాన్ని పూరించడంలో ఆ శక్తులు విఫలమయ్యాయి. కథ మళ్లీ మొదటి కొచ్చింది.కాంగ్రెస్‌కు 2004, 2009లో అధికారం ఇస్తే కొత్త సీసాలో పాత సారా పోసినట్టు తనకు తాను శూన్యాన్ని సృష్టించుకున్నది. 2014లో ఎన్డీఏ మిత్ర పక్షాలతో ప్రభుత్వం ఏర్పాటు చేసి అచ్చేదిన్ వస్తుందని అగోచూడు.. ఇగో చూడని నమ్మబలికింది. మొదటిసారి మోదీ ప్రధానమంత్రి అయినప్పుడు ప్రజలు దేశ రాజకీయ ఆర్థిక వ్యవస్థలో బృహత్తర మార్పులు తెస్తారని ఆకాంక్షించారు. నిరాశ, నిస్పృహలతో ఉన్న ప్రజానీకానికి సర్ది చెప్పే ప్రయత్నంలో 'పెండ్లి కాగానే పిల్లలు పుడతారా? కొంతకాలం వేచి చూడాలి కదా?' అని వెంకయ్యనాయుడు చమత్కార శైలిలో అన్న మాటలు దుమారం లేపాయి. రెండవ పర్యాయం 2019 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న కాలంలో పుల్వామా ఘటన జరిగింది. బాలాకోట్ ఘటన, పైలట్ అభినందన్ పాకిస్థాన్‌లో బందీగా మారి విడుదల కావడం వంటి అనేక గొలుసు కట్టు సంఘటనలు. మితవాద మతవాదం మాటున బీజేపీ 303 సీట్లను కైవసం చేసుకున్నది. దేశ ప్రజలు గొప్ప అవకాశం ఇచ్చినప్పటికీ ఆర్థిక నేరస్థులతో అంటకాగుతూ.. హామీలను తుంగలో తొక్కి శూన్యాన్ని పూరించలేక పోయిందనే విమర్శ ఉన్నది. ప్రధాని మోదీకి చిత్తశుద్ధి ఉంటే విభజన చట్టంలోని కోచ్ ఫ్యాక్టరీ, గిరిజన విశ్వవిద్యాలయంపై స్పందించాలి. తల్లిని చంపి.. బిడ్డను వేరు చేసిందని విభజన చట్టంలోని అనేక అంశాలను విస్మరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించాలని అడుగడుగునా వివక్ష చూపెట్టింది నిజం కాదా? కాళేశ్వరానికి జాతీయ ప్రాజెక్టు హోదా ఎందుకు ఇవ్వలేదు? మీరు హర్ ఘర్ జల్ అని కాపీ కొట్టిన మా మిషన్ భగీరథకు నిధులు ఎందుకు ఇవ్వలేదు? హైదరాబాద్ మెట్రోరైలు రెండో దశను ఎందుకు ఆమోదించడం లేదు.గిరిజనుల బతుకుల్లో వెలుగు నింపే బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు పెట్టలేదు? నూతనంగా ఏర్పడ్డ జిల్లాలతో కలిపి 33 జిల్లాలు ఉంటే నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలు కొత్త జిల్లాలకు ఎందుకు ఇవ్వలేదు? అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఎన్నికల ముందు పసుపు బోర్డు ఇస్తానని బాండ్ పేపర్లతో ఓట్లు దండుకొని ఎందుకు ఇవ్వలేదు? కేంద్రం 150 పైగా మెడికల్ కాలేజీలు మంజూరు చేసి తెలంగాణకు ఒక్క మెడికల్ కాలేజీ అయినా ఇచ్చారా?హైదరాబాద్‌కు ఐటీఐఆర్ ఇవ్వకుండా నిరుద్యోగులకు అన్యాయం చేసింది ఎవరు? నేను సైతం బీసీని అని చెప్పుకునే మోదీ ప్రభుత్వంలో బీసీ మంత్రిత్వ శాఖ ఎందుకు ఏర్పాటు చేయలేదు? వీటికి సమాధానం చెప్పాల్సి ఉన్నది.బీసీ జనగణనలో దగా చేస్తున్నది ఎవరు? ఇది 54 శాతం ఉన్న బీసీలను కించ పరచడమే కదా? దేశంలోనే 1984లో బీజేపీకి ఉగ్గు పాలు పోసిన రెండు సీట్లలో వరంగల్ గడ్డది ఒకటి అన్నది మర్చిపోయారా? మీరు రాష్టానికి ఏమిచ్చార ని.. ఏం సాధిద్దామని వరంగల్‌కు వస్తున్నారు? అని యావత్ తెలంగాణ ప్రజలు నిలదీస్తున్నారు. వాగ్దానం చేసిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ గుజరాత్‌కు తరలించింది నిజం కాదా? ములుగు జిల్లా జాకారంలో 360 ఎకరాల భూమి ఇచ్చినా గిరిజన విశ్వవిద్యాలయం ఎందుకు పెట్టలేదు? నాడు బీజేపీకి బతుకునిచ్చిన ఈ గడ్డకు అన్యాయం చేసి, గుజరాత్‌కు మాత్రం అన్నీ దోచిపెడుతున్న మీకు ప్రజలు వీడ్కోలు చెప్పటం ఖాయం. 2014 సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత ఎన్డీఏ సమావేశంలో మోదీ మన రాజ్యాంగం విలువలతో, సమ్మిళిత దృష్టితో కూడుకున్నది. అందులోని విలువలకు లోబడి పనిచేస్తామని హామీ ఇచ్చారు. మేము విచ్ఛిన్నకారులం కాము ఐక్యతతో ముందుకు సాగుతాం అంటూ నీతిబోధలు చేసి ఆతర్వాత సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీశారు. అప్పటికే అమెరికన్ మ్యాగజైన్ టైమ్ ఆయనను భారతదేశపు ప్రధాన విచ్ఛిన్నకారునిగా అభివర్ణిస్తూ ప్రత్యేక కథనం ప్రచురించింది. విచిత్రమేమిటంటే నరేంద్రమోదీ ఒక అవినీతి రహిత స్వచ్ఛమైన పాలనను అందిస్తామంటూ ప్రభుత్వాలను నిర్దాక్షిణ్యంగా కూలదోస్తూ అనేక దుస్సాహసాలను ప్రోత్సహించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలన్నిటినీ ఒక్కొక్కటిగా కూలుస్తూ దేశానికి, ప్రజాస్వామ్యానికి, తీరని ద్రోహం చేస్తున్నారు. మోదీకి బై బై అంటూ ప్రజలు స్థిర నిశ్చయంతో ఉన్నారు. అలాంటిది వరంగల్‌కు వచ్చి మీరు చేసేదేమున్నది? చాపకింది నీరులా బీఆర్ఎస్ విస్తరిస్తుంటే చూడలేక మధ్యప్రదేశ్ లో ఒంటి కాలు మీద లేచినట్టుకాదు. పోరుగల్లు బిడ్డల ప్రశ్నలకు జవాబు చెప్పాలి? బీజేపీ జాతీయ పార్టీ కార్యవర్గ సమావేశం నిర్వహించుకున్న ఏడాదికైనా కేసీఆర్ అడిగిన ప్రశ్నలకు సమాధానం వరంగల్ పర్యటనలో చెపారేమోనని ఒళ్లంత కళ్ళు చేసుకొని, గుండెల నిండా గాయాలు నింపుకొని తెలంగాణ సమాజం ఎదురుచూస్తున్నది.

# ప్రభుత్వాల నిర్లక్ష్యం - పోరు బాటలో అంగన్‌వాడీలు

దేశవ్యాప్తంగా 13. 6 లక్షల అంగన్వాడీ సెంటర్లో 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు 10 కోట్ల మంది లబ్ధిదారులకు అనునిత్యం సేవలు అందిస్తున్నారు. ఇలాంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించే అంగన్వాడీలకి ఉద్యోగ భద్రత కరువాయె. దేశ భవిష్యత్తును నిర్దేశించేటటువంటి పిల్లలు, గర్భిణీలు, బాలింతలకు అనుబంధ పోషకాహారం అందించడం, ఆరోగ్య సలహాలిచ్చి, పిల్లల్ని బడికి అలవాటు చేసే లక్ష్యంతో ఐసిడిఎస్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఈ లక్ష్య సాధనలో అంగన్వాడీల కృషి అమోఘం. ప్రభుత్వ పథకాలు అమలు వివిధ రకాల సర్వేల్లో వీరిదే కీలక పాత్ర. దేశవ్యాప్తంగా 13. 6 లక్షల అంగన్వాడీ సెంటర్లో 26 లక్షల మంది అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు మినీ వర్కర్లు 10 కోట్ల మంది లబ్ధిదారులకు



అనునిత్యం సేవలు అందిస్తున్నారు. ఇలాంటి కీలకమైన బాధ్యతలు నిర్వహించే అంగన్వాడీలకి ఉద్యోగ భద్రత కరువాయె. ఈ పరిస్థితుల్లో అంగన్వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆలిండియా కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఈ నెల 10, 11 తేదీలలో 36 గంటల పాటు ఏకబిగిన ధర్నా చేయాలని రాష్ట్ర కమిటీ నిర్ణయించింది. ఒక అంచనా ప్రకారం ప్రపంచంలో 80 శాతం బాలలు కటిక దారిద్ర్యంలో మగ్గుతున్నారు. యునిసెఫ్ నివేదిక ప్రకారం ప్రతి వెయ్యి మంది జనాభాకు 122 మంది బాల్య దశలోనే చనిపోతున్నారు. ముఖ్యంగా కరోనా మహమ్మారి ప్రభావం బాలల భవిష్యత్తుపై తీవ్రంగా చూపుతున్నది. ప్రపంచ ఆరోగ్య నివేదిక ప్రకారం రెండున్నర కోట్ల మంది బిడ్డలు పుడితే వారిలో సుమారు 13 లక్షల మంది 28 రోజుల్లోనే చనిపోతున్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో కొచ్చేముందు ఐసిడిఎస్‌ని బలోపేతం చేస్తామని చేసిన వాగ్దానాన్ని విస్మరించి 9 సంవత్సరాలుగా ఐసిడిఎస్ పథకానికి కేటాయింపులపై కోత పెడుతూ వస్తోంది. వేదాంత, ప్రథమ, వంటి స్వచ్ఛంద సంస్థలకు అంగన్వాడీ సెంటర్ల పర్యవేక్షణ బాధ్యతను అప్పగించింది. ప్రైవేటీకరణ ప్రక్రియను వేగవంతం చేసింది. ఐసిడిఎస్ లక్ష్యానికి విరుద్ధంగా 2020లో నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చింది. దీనికి మన రాష్ట్రంలోని వైసిపి ప్రభుత్వం వత్తాసు పలుకుతూ 172 సర్క్యులర్‌ను తీసుకొచ్చింది. అంగన్‌వాడీ సెంటర్లను ప్రాథమిక పాఠశాలల్లో విలీనం చేయాలని, పిపి1, పిపి2 ప్రారంబించాలని, ఫౌండేషన్ స్కూల్స్‌గా మార్చాలని రకరకాల జిమ్మిక్కులు చేస్తోంది. అంగన్‌వాడీల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురుకావడంతో కొంత వెనక్కి తగ్గినట్లు కనిపించినా తన ప్రయత్నం మానుకోలేదు. విలీనాల సర్క్యులర్‌ను రద్దు చేయలేదు. ప్రపంచంలో భారతదేశం ఆకలి మరణాల సూచీలో 107వ స్థానానికి దిగజారింది. అయినా 2023-24 కేంద్ర బడ్జెట్‌లో ఆహార భద్రతకి రూ. 90 వేల కోట్ల మేర కోత పడింది. పేద గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు ఉపయోగపడుతున్న ఐసిడిఎస్ పథకానికి నామమాత్రంగా రూ.20, 554.31 కోట్లు కేటాయించారు. ఇది ఏమూలకూ చాలదు. 2017 నుండి టిఎ బిల్స్ ఇవ్వలేదు. సెంటర్ల నిర్వహణకు అంగన్‌వాడీలే పెట్టుబడులు పెట్టాల్సిన పరిస్థితికి నెట్టబడ్డారు. లబ్ధిదారుల లిస్టులు తగ్గించటానికి పోషణ ట్రాకర్ యాప్‌ను తీసుకొచ్చారు. ఆధార్‌ను లింక్ చేశారు. దాదాపు 30శాతం చిన్న పిల్లలకి ఆధార్ కార్డులేవు. ఆధార్ కార్డులు తీసుకోవాలని అంగన్వాడీల మీద ఒత్తిడి పెంచారు. అంగన్‌వాడీలకు ఎటువంటి ట్రైనింగ్ లేకుండానే ఆన్‌లైన్ పని ప్రారంభించారు. ఫోన్‌లు పని చేయక పోవడం, ఆన్‌లైన్ వర్క్ చేయడానికి అవసరమైన నెట్ సిగల్స్ లేకపోవటం వలన మానసిక ఒత్తిడితో అనారోగ్యానికి గురవుతున్నారు. ప్రభుత్వ విధానాల వలన పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్, నిత్యావసర వస్తువుల ధరలు అనేక రెట్లు పెరిగాయి. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా అంగన్వాడీలకు వేతనాలను పెంచాల్సి ఉంది. కానీ, 2011 నుండి కేంద్రప్రభుత్వం ఒక్క పైసా కూడా పెంచలేదు. అంగన్‌వాడీలు పోరాటాల ఫలితంగా 2018లో మోడీ దీపావళి కానుకగా వర్కర్‌కి 1,500, హెల్పర్‌కి 750, మినీలకి 1,250 రూ. వేతనాలు పెంచుతానని దీపావళి కానుకగా ప్రకటించింది. కానీ, ఇంతవరకు అది అమలుకునోచుకోలేదు. 2022 ఏప్రిల్ 25న సుప్రీంకోర్టు అంగన్వాడీ ఉద్యోగులు 1972 చట్టం ప్రకారం గ్రాట్యుటీకి అర్హులే అని ఇచ్చిన తీర్పును అమలు చేయట్లేదు.

### తెలంగాణా కన్నా వెయ్యి రూపాయలు అదనంగా ఇస్తామన్న హామీ నిలబెట్టుకోవాలి

తెలంగాణా కన్నా అదనంగా వెయ్యి రూపాయలు వేతనాలు పెంచుతానన్న ముఖ్యమంత్రి హామీ నీటి మీద రాతగానే మిగిలిపోయింది. 2021 పిఆర్‌సి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం అంగన్వాడీలకు 30 శాతం వేతనాన్ని పెంచింది. మాట తప్పను-మడమ తిప్ప నన్న ముఖ్యమంత్రి అంగన్వాడీలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కోరుతూ మార్చి 20 'ఛలో విజయవాడ'కు వచ్చిన అక్క, చెల్లెమ్మలను అవమానించే విధంగా ఇళ్లకు పోలీసులను పంపారు. తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించారు. ఇన్ని నిర్బంధాల మధ్య కూడా వేలాదిమంది విజయవాడకు వచ్చి గళమెత్తారు, అంగన్‌వాడీల ఆవేదనను పిడిఎఫ్ ఎంఎల్‌సిలు శాసన మండలిలో ప్రభుత్వాన్ని నిలదీశారు. అంగన్‌వాడీలతో మాట్లాడి సమస్యల పరిష్కరిస్తామని ఆ సందర్భంగా ఐసిడిఎస్ మంత్రి ఇచ్చిన హామీ నేటికి అమలుకాలేదు. పక్కనే ఉన్న కర్ణాటక, గుజరాత్ లో గ్రాట్యూటి అమలుచేస్తున్నారు. తమిళనాడులో బేసిక్ అమలుచేస్తున్నారు. ఇటీవల కాలంలో మహారాష్ట్ర హర్యానా తదితర రాష్ట్రాల్లో వేతనాలు పెరిగాయి. కానీ మన రాష్ట్రంలో పెరగలేదు.

### వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ, మెనూ చార్జీలు పెంచాలి

ముఖ్యమంత్రి మానస పుత్రికని కొండంత రాగం తీస్తూ గర్భిణీలు, బాలింతలకు సెంటరులో వేడి వేడిగా ఆహారాన్ని అందించాలని 'వైయస్సార్ సంపూర్ణ పోషణ' పథకాన్ని ప్రారంభించారు. ఏ రోజు ఏమి వండి పెట్టాలో మెనూ తయారు చేశారు. గర్భిణీలు బాలింతలకు ఇస్తున్న ఆహారం సరిపోవటం లేదు. పెరిగిన ధరలకు అనుగుణంగా కేటాయింపులు పెంచలేదు. గర్భిణీ, బాలింతలకు 125 గ్రాముల బియ్యం, 16 గ్రాముల నూనె, 30 గ్రాముల కందిపప్పు, కూరగాయలు, పోపు సామానులకు కలిపి ఒక్కొక్కరికి 1.40 పైసలు, గ్యాసుకు 0.50 పైసలు మాత్రమే ఇస్తున్నారు. పిల్లలకు ఒక్కొక్కరికి 75గ్రాముల బియ్యం, 5 గ్రాముల నూనె, 15గ్రాములు కందిపప్పు, గ్యాస్‌కు 50 పైసలు ఇస్తున్నారు. కనీసం రోజుకి సెంటర్లో 20 మంది గర్భిణీలు, బాలింతలకు వేడి వేడి ఆహారం అందించడానికి గ్యాస్‌కు ఇస్తున్నది రూ.10.00/- లు మాత్రమే. నెలకు రూ.250 వస్తాయి. కూరగాయలు, చింతవండు, కారం, ఉప్పు, పోపుదినుసులు అన్నింటికీ కలిపి రోజుకు రూ.28 నెలకు రూ. 700 ఇస్తారు. 2017 నుండి టీఏ బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. సెంటరు అద్దెలు 4 నెలల నుండి ఇవ్వడం లేదు. నెలనెలా వేతనాలు వచ్చే పరిస్థితి లేదు. సెంటర్ల నిర్వహణకు అధిక వడ్డీలకి అప్పులు తెచ్చి నడపటంవల్ల అంగన్వాడీలు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.

### సంక్షేమ పథకాలు అమలుచెయ్యాలి

అందరికీ బటన్ నొక్కి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నానని ముఖ్యమంత్రి ఆర్భాటంగా ప్రకటనలు చేస్తున్నారు. అంగన్వాడీలు ప్రభుత్వ ఉద్యోగులు కాదని, అతి తక్కువ వేతనం ఇస్తారు. సంక్షేమ పథకాల దగ్గరకొచ్చేసరికి మీరు సిఎఫ్ఎంఎస్‌లో వేతనాలు తీసుకుంటున్నారు కాబట్టి ఆ పథకాలకు మీరు అర్హులు కారని చెబుతున్నారు. అర్హత ఉన్న కుటుంబ సభ్యులకు కూడా అమలు చెయ్యట్లేదు. వికలాంగులు, వితంతువులకూ ఇవ్వడం లేదు. రిటైరయిన హెల్పర్‌కు రూ. 20 వేలు, వర్కరుకు 50 వేలు మాత్రమే ఇస్తున్నారు. పెన్షన్ లేదు. వృద్ధులకు ఇస్తున్న పెన్షన్ కూడా ఇవ్వడం లేదు. పదవీ విరమణ వయసును ఉద్యోగులందరికీ 62 సంవత్సరాలకు పెంచినా అంగన్వాడీలకు మాత్రం పెంచలేదు.

హెల్పర్ల ప్రమోషన్లలో రాజకీయ జోక్యం అరికట్టాలి : అంగన్వాడీ సెంటర్‌కి వచ్చే ప్రీ స్కూల్ పిల్లలకు అమ్మ తరువాత అమ్మలా హెల్పర్లు అనేక సేవలుఅందిస్తున్నారు. అదే సెంటర్లో ఖాళీ అయితే హెల్పర్లకు ప్రమోషన్ ఇవ్వాలని జీవో ఉంది. కానీ జీవోని అమలు చేయకుండా కొన్నిచోట్ల రాజకీయ నాయకులు అధికారులు అడ్డుపడుతున్నారు. కుప్పం ప్రాజెక్టులో దాదాపు పది మంది హెల్పర్లకు ప్రమోషన్ అర్హత ఉన్నప్పటికీ ప్రమోషన్ ఇవ్వకుండా అధికారులు ఇబ్బందులు పెడుతున్నారు. పార్వతీపురంలో ప్రమోషన్ ఇచ్చినా కూడా జాయిన్ కాకుండా రాజకీయ నాయకులు అడ్డుపడుతున్నారు. చిత్తూరు, అనంతపురం, కర్నూలు, కడప, ప్రకాశం సహా అనేక జిల్లాల్లో ప్రమోషన్లు ఇవ్వడం లేదు. ఈ నేపథ్యంలో రాజకీయ జోక్యం అరికట్టాలని కోరుతున్నాం.

### మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి

రాష్ట్రంలో 5,605 మినీ సెంటర్లు నడుస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో, మారు మూల గ్రామీణ ప్రాంతాల్లో పేద గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లలకు మినీ వర్కర్లు సేవ చేస్తున్నారు. 400లోపు జనాభా ఉంటే మినీ సెంటర్లు నడవాలి. కానీ మన రాష్ట్రంలో 1,000, 1,200 మంది జనాభా ఉన్న అనేక ప్రాంతాల్లో మినీసెంటర్లుగానే నడుస్తున్నాయి. మినీ వర్కర్లకు కనీసం వేసవి సెలవులు ఇవ్వడంలేదు. ప్రమోషన్లు ఇవ్వాలని జీవో ఉన్నా కూడా అమలు కావట్లేదు. దీంతో మినీ వర్కర్లు అనేక ఇబ్బందులు పడుతున్నారు.

### విజిట్ ల పేరుతో వేధింపులు ఆపాలి

అంగన్‌వాడీలకు ఇచ్చిన సెల్‌ఫోన్లు పనిచెయ్యటంలేదు. రకరకాల యాప్‌లు తెచ్చారు. పనిభారం పెరిగింది. ప్రకాశం జిల్లా టంగుటూరు ప్రాజెక్టులోని హనుమాయమ్మను రాజకీయ కక్షతో నిర్దాక్షణ్యంగా చంపారు. కనీసం మట్టి ఖర్చులు ఇచ్చే దిక్కు కూడా లేదు. కృష్ణాజిల్లా పామర్రు ప్రాజెక్టులో అన్నపూర్ణ అనే అంగన్‌వాడీ వర్కర్‌ను వైసిపి నాయకులు వేదింపులు, సిడిపిఓ బలవంతంగా లెటర్ వ్రాయించుకున్న ఫలితంగా ఆత్మహత్య ప్రయత్నం చేసుకొని నేడు విజయవాడలో చికిత్స పొందుతున్నది. ఈ నేపథ్యంలో ఈ క్రింది అంగన్‌వాడీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 10 , 11 తేదీల్లో 36 గంటలు (పగలు, రాత్రి) కలెక్టర్ కార్యాలయాల వద్ద జరిగే ఆందోళనలను అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, మినీ వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాల్సిన అవసరముంది.

డిమాండ్స్ :

1. అంగన్వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం తెలంగాణ కన్నా అదనంగా వేతనాలు పెంచాలి.
2. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి ఇవ్వాలి.
3. రిటైర్మెంట్ బెనిఫిట్ 5 లక్షలు ఇవ్వాలి, వేతనంలో సగం పెన్షన్ ఇవ్వాలి.
4. అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చెయ్యాలి. వేతనంతో కూడిన మెడికల్ లీవ్ సౌకర్యం కల్పించాలి.
5. హెల్పర్ల ప్రమోషన్‌లకు వయోపరిమితి 50 సంవత్సరాలకు పెంచాలి. ప్రమోషన్లో రాజకీయ జోక్యం అరికట్టాలి.
6. 300 జనాభా దాటిన మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. వర్కర్లతో సమానంగా వేతనాలు ఇవ్వాలి. మినీ వర్కర్లకు ప్రమోషన్లు ఇవ్వాలి.
7. అంగన్‌వాడీ విద్యను బలోపేతం చెయ్యాలి. పిల్లలకి యూనిఫామ్, అమ్మఒడి అమలు చెయ్యాలి.
8. వైఎస్సార్ సంపూర్ణ పోషణ మెనూ చార్జీలు పెంచాలి. గ్యాసును ప్రభుత్వమే సరఫరా చెయ్యాలి. 2017 నుండి పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులు వెంటనే ఇవ్వాలి.
9. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి, భీమా అమలుచెయ్యాలి.
10. లబ్ధిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరా చేయాలి, ఆయిల్,కందిపప్పు క్వాంటిటీ పెంచాలి.
11. సీనియారిటీ ప్రకారం వేతనాలు ఇవ్వాలి,
12. హత్యకి గురైన హనుమాయమ్మ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. నష్టపరిహారం చెల్లించాలి.
13. గ్రేడ్ ఎఏ సూపర్ వైజర్ పోస్టులకు వయోపరిమితి తొలగించాలి. 2022 లో పరీక్ష రాసి పెండింగ్‌లో ఉన్న గ్రేడ్ ఎఏ సూపర్‌వైజర్ పోస్టులలో మిగిలిన 164 పోస్టులను వెంటనే భర్తీ చెయ్యాలి.

## స్వీపింగ్ మిషన్ల అద్దెకే 20 కోట్లా...

హైదరాబాద్, జూలై 7, :గ్రేటర్ సిటీలో మెయిన్ రోడ్లను ఊడ్చే స్వీపింగ్ మెషీన్ల ధర కంటే అద్దెను బల్దియా ఎక్కువగా చెల్లిస్తుంది. ఇంత ఖర్చు చేస్తున్నా రోడ్లు క్లీన్ గా ఉండట్లేదు. జీహెచ్ఎంసీలోని అన్ని సర్కిళ్లలో మొత్తం 35 స్వీపింగ్ మెషీన్లు ఉన్నాయి. ఇందులో 17 బల్దియావి. మిగతా 18 అద్దెకు తీసుకుంది. వీటిలో ఏజెన్సీలకు ఒక్కో వాహనానికి ఏడాదికి ఒక కోటి 13 లక్షల 33 వేల 250 రూపాయలు అద్దెగా బల్దియా చెల్లిస్తుంది. ఇలా ప్రతి ఏటా 20 కోట్ల 39 లక్షల 98 వేల 500 రూపాయలు ఖర్చు చేస్తుంది. ప్రతిరోజూ రాత్రి రోడ్లపై ఊడ్చాల్సి ఉంటుంది. కోట్లు ఖర్చు చేస్తున్నా రోడ్లు శుభ్రంగా ఉండట్లేదు. కిరాయివే ఇలా ఉంటే బల్దియా సొంత వాహనాల పనితీరు ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు. 'కొన్ని ఆఫీసుల్లోంచి బయటకు కూడా తీయడం లేదు. అద్దె వాహనాల స్థానంలో కొత్తవి కొనేందుకు ఒక్కోదానికి దాదాపుగా రూ.60 లక్షల వరకు ఖర్చు అవుతుంది. కానీ, ఏడాదికి ఒక్కోదానికి ఇంతకు డబుల్ అద్దె చెల్లిస్తుంది. వాటికి బదులుగా సొంతంగా కొనుగోలు చేస్తే ఖర్చు భారీగా తగ్గనుంది. దీనిపై అధికారులను అడిగితే అన్ని మెషీన్లు పని చేస్తున్నాయని సమాధానం ఇస్తున్నారు. గ్రేటర్ లోని కొన్ని ప్రాంతాల్లోని రోడ్లనే మెషీన్లు క్లీన్? చేస్తున్నాయి. తెల్లవారుజామున బడా నేతలు, అధికారులు నివాసముండే ప్రాంతాల్లోనే క్లీన్ చేస్తున్నారు. బంజారాహిల్స్, జూబ్లీహిల్స్ ప్రాంతాల్లోని వీఐపీల ఇండ్ల పరిధిలోనే క్లీన్ చేసి వెళ్లిపోతున్నారు. కమర్షియల్ కారిడార్లు, మెయిన్ రోడ్లపైనా.. సాధారణ ప్రజలు ఉండే ఏరియాల్లో క్లీనింగ్ పట్టించుకోవడంలేదు. కొన్ని మెషీన్లు సర్కిల్ ఆఫీసుల్లోనే ఉంటున్నాయి. చాలా జోన్లలో ఇలాంటి పరిస్థితి ఉండగా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. ప్రతిఏటా రూ. కోట్లలో ఖర్చు చేస్తున్నా జనాలకు ఎలాంటి ప్రయోజనం లేదు.సొంత వాహనాలతో పాటు ఏజెన్సీ నుంచి అద్దెకు తీసుకున్న స్వీపింగ్ మెషీన్ల పనితీరును పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టించుకోవడంలేదు. డీజిల్ ఎంత వాడుతున్నారనే లెక్కలు లేవు. అద్దెకు తీసుకున్న వాటికి జోనల్ స్థాయిలోనే బిల్లులు అవుతుండగా ఇష్టానుసారంగా చెల్లిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎలాంటి వివరాలు సేకరించకుండానే బిల్లులను ఏజెన్సీలకు ఇస్తున్నారు. భారీ వర్షాలు పడినప్పుడు రోడ్లు క్లీన్ చేయకుండానే బిల్లులు చెల్లిస్తుండడం గమనార్హం. గతేడాది వర్షాకాలంలో ఎల్ బీనగర్ జోన్?లో ఇదే విధంగా బిల్లులు మంజూరు చేయడం ఇందుకు నిదర్శనం. స్వీపింగ్? మెషీన్ల పనితీరుపై బల్దియా కమిషనర్ కి కార్పొరేటర్లు వరుసగా ఫిర్యాదులు చేస్తున్నారు. వీటితో ఎలాంటి ప్రయోజనం లేదంటున్నారు. ప్రజాధనాన్ని వృథా చేయొద్దని సూచిస్తున్నారు. కొత్తవి కొనుగోలు చేయాలని పేర్కొంటున్నారు. గ్రీవెన్స్? సెల్? కి కూడా కంప్లయింట్స్? వస్తున్నాయి. తమ ప్రాంతాల్లో రోడ్లు ఊడ్చే మెషీన్లు రావడంలేదని, పన్నులు చెల్లిస్తున్న కూడా ఎందుకు పంపడంలేదని అధికారులను ప్రశ్నిస్తున్నారు.

## ఎవరికి ఎవరు మిత్రులు...?

హైదరాబాద్, జూలై 7, : బీజేపీ వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో కూటమి ఏర్పాటుకు గట్టి ప్రయత్నాలే జరుగుతున్నాయి. ఇప్పటికే బీహార్ సిఎం నితీశ్ కుమార్ పలు రాజకీయ పార్టీల నాయకులతో భేటీ అయ్యారు. ఈనెల 23న పాట్నాలో ప్రతిపక్ష నేతల సమావేశం ఖరారైంది. కమలం పార్టీకి వ్యతిరేకంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై ఆ మీటింగ్‌లో చర్చించే అవకాశం ఉంది. బీజేపీ వ్యతిరేక కూటమి సాధ్యాసాధ్యాలను పక్కనపెడితే?అసలు ఆ జట్టులో ఎవరెవరు ఉంటారు? కీలక బాధ్యతలు ఎవరివన్న చర్చ దేశ వ్యాప్తంగా జరుగుతోంది. అంత చర్చ జరుగుతున్నా? జాతీయ రాజకీయాల్లో, దేశంలో గుణాత్మక మార్పు తేవాలని ఉవ్విళ్ళూరుతూ? జాతీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ గురించిన ప్రస్తావన రాకపోవడం రాజకీయ వర్గాల్లో ఆసక్తిగా మారింది. అటు పాట్నాలో జరగబోయే మీటింగ్‌కు కూడా బీఆర్ఎస్ నాయకత్వానికి ఆహ్వానంలేదు. ఎందుకు అందలేదన్న చర్చ ఓవైపు జరుగుతుండగానే.. అది బీజేపీకి వ్యతిరేకంగా జరిగే మీటింగ్ అయినా? కాంగ్రెస్‌తో కలిసి వేదిక పంచుకునే ప్రసక్తే లేదని క్లారిటీ ఇచ్చేస్తున్నాయి బీఆర్ఎస్ వర్గాలు.విపక్షాల భేటీకి సమయం దగ్గర పడుతున్న వేళ ఔలఖ అధినేత శరద్ పవార్ ఃఖీూ పై చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ అయ్యాయి. ఃఖీూ బీజేపీకి బీ టీమ్ అన్నారు పవార్. ఇటు కొంత కాలంగా తెలంగాణ కాంగ్రెస్ కూడా ఃఖీూ, బిజెపి ఒక్కటే అన్న వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంలో ఉంది. మరోవైపు బిజెపికి వ్యతిరేకంగా జాతీయ స్థాయిలో పార్టీ విస్తరణకు సిద్ధమైన కేసీఆర్ ఎన్నికలకు ముందు ఎలాంటి పాత్ర పోషిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. ఒక వైపు బిజెపిపై పోరాటం చేస్తూ?ఇటు ఆ పార్టీకి వ్యతిరేకంగా జట్టు కడుతున్న విపక్ష కూటమికి దూరంగా ఉంటూ ఆయన ఏం చేయాలనుకుంటున్నారన్నది చర్చనీయాంశంగా మారింది. విపక్ష కూటమి? బీజేపీతోపాటు బీఆర్ఎస్‌ను కూడా టార్గెట్ చేస్తే? గులాబీ పార్టీ నేతల స్పందన ఎలా ఉంటుందన్న ఆసక్తికర చర్చ కూడా జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో దేశ రాజకీయాల్లో ఃఖీూ పాత్ర సింగిలా? మింగిలా? అని ఆసక్తిగా గమనిస్తున్నాయి రాజకీయ వర్గాలు. సింగిల్ అయితే బలం సరిపోతుందా? లేక విపక్షాలతో మింగిల్ అవ్వాలంటే బీజేపీకి బి టీమ్ కాదని వాళ్ళని ఎలా నమ్మిస్తారన్నది బీఆర్ఎస్ నాయకత్వం ముందున్న సవాల్. కీలక సమయాల్లో రాజకీయ వ్యూహాలు రూపొందించడంలో దిట్ట అయిన కేసీఆర్ దీన్ని ఎలా డీల్ చేస్తారో చూడాలి.

# ధరణి..అక్రమాల పుట్ట...

## 15 తర్వాత వివరాలంటున్న రేవంత్




హైదరాబాద్, జూలై 7,:ధరణి పోర్టల్ జరిగిన అక్రమాలను జులై 15 తర్వాత బయటపెడతామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. పూర్తి ఆధారాలతో ధరణి ఫైల్స్ విడుదల చేస్తామన్నారు. ధరణి పోర్టల్ అక్రమాలపై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజలకు, మీడియాకు ధరణికి సంబంధించి టెర్రాసిస్ కంపెనీ మాత్రమే కనిపిస్తోందని, కానీ దీని వెనక పెద్ద మాఫియా దాగుందని ఆరోపించారు. అందుకు సంబంధించి ధరణి ఫైల్స్ ను ఆధారాలతో సహా సీరియల్ గా బయటపెడతామన్నారు. ధరణి దోపిడీలపై అన్ని ఆధారాలతో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తామని పేర్కొన్నారు. ధరణిలో పెట్టుబడిదారులు ఎవరో కేంద్ర ప్రభుత్వం నిగ్గు తేల్చాలని బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డికి సవాల్ విసురుతున్నానని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. ధరణి రూపంలో ప్రజల ఆస్తులు, భూములు, వ్యక్తిగత వివరాలు విదేశీయుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆయన ఆరోపించారు. ధరణి పోర్టల్ లో బ్రిటిష్ ఐల్యాండ్ కు సంబంధించిన పెట్టుబడులు ఉన్నాయని ఆరోపించారు. ధరణి మొత్తం కేటీఆర్ మిత్రుడు గాదె శ్రీధర్ రాజు చేతుల్లో ఉందన్నారు. దారిదోపిడీ దొంగలకంటే భయంకరమైన దోపిడీ ధరణిలో జరుగుతోందన్నారు. లక్షల ఎకరాల ప్రభుత్వ భూములు మాయం అవుతున్నాయన్నారు. ధరణి పోర్టల్ నిర్వహణ విదేశీయుల చేతుల్లోకి వెళ్లిపోయిందని ఆరోపించారు. అందరి వివరాలు విదేశీయుల గుప్పిట్లో ఉన్నాయని, ఇది అత్యంత ప్రమాదకరమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.ధరణి పోర్టల్ నిర్వహిస్తున్న సంస్థలో పెట్టుబడి పెట్టిన వారు ఆర్థిక నేరగాళ్లు. ధరణి పోర్టల్‌ను నిర్వహిస్తున్న వారిలో విదేశీయులు ఉన్నారు. ధరణి పోర్టల్ ఏ దేశ పౌరుడి చేతిలో ఉందో, అతడు ఎలాంటివాడో, దావూద్ ఇబ్రహీం కంటే పెద్ద మాఫియా నాయకుడో, ప్రపంచవ్యాప్తంగా డ్రగ్స్ అమ్ముకునే డ్రగ్ లార్డో మనకు తెలియదు. ఈ పోర్టల్ ద్వారా మన వివరాలన్నీ విదేశీయుల చేతుల్లోకి వెళ్తున్నాయి. అనేక చేతులు మారి చివరకు.. ధరణి పోర్టల్ బ్రిటిష్ ఐల్యాండ్ చేతికి వెళ్లింది. ధరణిలోని అనేక లోటుపాట్లను ఆసరాగా తీసుకొని నిషేధిత జాబితాలోని భూములను అనుచరులకు రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారు. ప్రభుత్వ భూములను అనుచరులకు రిజిస్ట్రేషన్ చేసి వెంటనే ప్రొహిబిషన్ లాక్ చేస్తున్నారు. ధరణి పోర్టల్ మొత్తం కేటీఆర్ మిత్రుడు శ్రీధర్ గాదె చేతిలో ఉంది. శ్రీధర్ గాదె వద్ద ఉన్న తాళంతో ధరణిని ఎప్పుడైనా తెరవొచ్చు, ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద మార్చేయొచ్చు" అని రేవంత్ రెడ్డి వివరించారు.ప్రభుత్వ భూములకు యజమానులను సృష్టించడం, అనంతరం ఆ భూములను బదలాయించడం, ఆ తర్వాత వాటిని లేఅవుట్లు వేసి అమ్ముకోవడం... ఈ తతంగం ఇలా నడుస్తోందని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ధరణి పోర్టల్ సాయంతో కేసీఆర్ కుటుంబం దోచుకుంటోందని అన్నారు. దీనికంతటికీ కారకుడు శ్రీధర్ గాదె అలియాస్ గాదె శ్రీధర్ రాజు అని ఆరోపించారు. హైటెక్ సిటీ ప్రాంతంలో క్వాంటెల్లా అనే సంస్థ పేరిట ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. కోదండరెడ్డి కమిటీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టి అనేక భూ అక్రమాలు జరుగుతున్నట్టు ప్రాథమిక వివరాలు రాబట్టింది అని రేవంత్ రెడ్డి వివరించారు. దేవాదాయ భూములను అక్రమంగా ఫార్మా కంపెనీలకు కట్టబెట్టాలని చూశారని ఆక్షేపించారు. ధరణి పోర్టల్‌ను రద్దు చేస్తానంటే కేసీఆర్ భయపడుతున్నారన్నారు. ఈ విషయంలో సీఎం కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారన్నారు. ధరణిని రద్దు చేసి అంతకంటే మెరుగైన పోర్టల్‌ను తీసుకొస్తామన్నారు. కేసీఆర్ భూ అక్రమాలను కూడా బయటపెడతామన్నారు. ధరణిలో జరిగిన అక్రమాలను జులై 15 తర్వాత బయటపెడతామన్న రేవంత్ రెడ్డి... కేంద్రం తలచుకుంటే ధరణి వెనకున్న ఆర్థిక నేరాలను బహిర్గతం చేయొచ్చని పేర్కొన్నారు. గజ్వేల్ లో 1500 ఎకరాల అసైన్డ్ భూములను చట్టవిరుద్ధంగా ప్రభుత్వం గుంజుకుందన్నారని మండిపడ్డారు. అమూల్ డైరీకి వందల ఎకరాల కట్టబెట్టారన్నారు.కేటీఆర్ ఢిల్లీ పర్యటనతో బీజేపీ, బీఆర్ఎస్ ఫెవికాల్ బంధాన్ని బలోపేతం చేసేందుకు బీజం పడిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ ఎన్నికల అభ్యర్థులను మొట్టమొదట ప్రకటించాలని పార్టీలో చర్చలు జరిపామన్నారు. పేదల పక్షాన కాంగ్రెస్ ఉందని చాటే ప్రయత్నం చేసే దిశగా అధిష్టానం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఈటల రాజేందర్ భద్రత పెంచినా... అనుమానితుడిపై ఎందుకు కేసు పెట్టలేదని ప్రశ్నించారు. ఎవరి వల్ల ప్రమాదం ఉందో రాజేందర్ స్పష్టంగా చెప్పారని, అయినా రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కేసులు పెట్టలేదని నిలదీశారు. తన రక్షణ విషయంలో కోర్టు ఇచ్చిన ఆదేశాలను పట్టించుకోని ప్రభుత్వం...రాజేందర్ కు భద్రత ఏర్పాటు చేయడం సంతోషమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

1. ధరణిలో తప్పుల వలన లక్షల మంది రైతులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఈ-వ్యవస్థను రద్దు చేసి దీని స్థానంలో భూమి వాస్తవ పరిస్థితికి అద్దంపట్టి, తప్పులు లేని, అందరికీ అందుబాటులో ఉండే కొత్త కంప్యూటర్ రికార్డును రూపొందిస్తాం. ఇప్పుడున్న రికార్డు సమస్యలను అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించి పరిష్కరిస్తాం.
2. నిషేధిత జాబితాలో చేర్చిన పట్టా భూములను కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోగా తొలగిస్తాం.
3. అన్ని రకాల భూముల సమగ్ర సర్వే చేసి కొత్త రికార్డులు రూపొందిస్తాం. వ్యవసాయ భూములకు, ఇంటి స్థలాలకు కొత్త పట్టాలు ఇస్తాం. భద్రమైన హక్కులు కల్పిస్తాం.
4. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరిగే తొలి శాసన సభ సమావేశంలోనే కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం రూపొందించిన ముసాయిదా మేరకు టైటిల్ గ్యారంటీ చట్టం చేసి ప్రభుత్వమే భూమి హక్కులకు పూర్తి హామీ ఇచ్చే వ్యవస్థను తెస్తాం.
5. వందకు పైగా ఉన్న భూచట్టాల స్థానంలో ఒకే భూమి చట్టం తెస్తాం.
6. కౌలుదారులకు రుణ అర్హత కార్డులు ఇచ్చేందుకు ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిన అధీకృత సాగుదారుల చట్టాన్ని అమలు చేస్తాం.
7. కాంగ్రెస్ తెచ్చిన భూ సంస్కరణల ద్వారా ఇప్పటి వరకు పేదలకు పంచిన పాతిక లక్షల ఎకరాల భూములపై సంపూర్ణ హక్కులు కల్పిస్తాం.
8. 2006లో కాంగ్రెస్ తెచ్చిన అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేసి అర్హులందరికీ పోడు భూములకు పట్టాలు ఇస్తాం.
9. కేంద్రం లో అప్పటి యూపీఏ ప్రభుత్వం తెచ్చిన భూసేకరణ చట్టాన్ని యధాతథంగా అమలు చేస్తాం. రైతుల అనుమతి లేకుండా భూములు సేకరించం. అసైన్డ్ భూములకు, పోడు భూములకు కూడా పట్టా భూములతో సమానంగా నష్ట పరిహారం చెల్లిస్తాం. ఇప్పటి వరకు అలా నష్ట పరిహారం రాని వారికి న్యాయం చెయ్యడానికి రిటైర్డ్ జడ్జి ఆధ్వర్యం లో కమిషన్ ఏర్పాటు చేస్తాం.
10. భూపరిపాలన వ్యవస్థను బలోపేతం చేస్తాం. గ్రామ నుండి రాష్ట్ర స్థాయి వరకు సిబ్బందిని నియమించి రైతులకు హక్కుల చిక్కులు లేకుండా చేస్తాం.
11. భూ సమస్యల పరిష్కారానికి జిల్లాకొక భూమి ట్రిబ్యునల్ ఏర్పాటు చేస్తామని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ భూమి డిక్లరేషన్ లో అంశాలు తెలిపారు

# రాష్ట్రంలోని భూసమస్యల పరిష్కారం

**జి.ఓ. నం. 118 క్రింద పెండింగ్ దరఖాస్తులను 15 రోజులలోగా పూర్తి చేయాలి**

**నిర్ణీత గడువులోగా చెల్లింపు చేయకుంటే భవన నిర్మాణాలు కూల్చివేయండి**

**రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్**

**పెండింగ్ లో ఉన్న దరఖాస్తులు త్వరలో పూర్తి చేస్తాం : జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్**



మంచిర్యాల బ్యూరో, జూలై 7, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో నెలకొన్న భూసమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రెవెన్యూ ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, రెవెన్యూ అధికారులతో ప్రభుత్వ జి.ఓ.నం. 58, 59, 76, 118 అమలు, ధరణి పోర్టల్ నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ ముఖ్య కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ భూములలో నివాసం ఏర్పాటు చేసుకొని ఏండ్లుగా జీవిస్తున్న వారికి అట్టి భూమిపై హక్కు కల్పించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జి.ఓ. నం. 58, 59 ప్రక్రియను త్వరగా పూర్తి చేసేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా జి.ఓ. నం.59 క్రింద వచ్చిన దరఖాస్తులలో 10 లక్షల రూపాయలకు పైన చెల్లించాల్సిన 1 వేయి 458 దరఖాస్తుదారులు వెంటనే చెల్లింపులు జరిపేలా వారికి నోటీసులు జారీ చేయాలని, నిర్ణీత గడువులోగా చెల్లింపు చేయని పక్షంలో నిబంధనల మేరకు భవన నిర్మాణాల కూల్చివేయాలని తెలిపారు.

**పెండింగ్ ఉన్న దరఖాస్తులను 15 రోజులలోగా పూర్తి చేయాలి**

జి.ఓ. నం. 58 క్రింద గతంలో 20 వేల 668 మంది లబ్దిదారులకు ఎలాంటి రుసుము లేకుండా ఉచితంగా పంపిణీ చేసేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ కటాఫ్ తేదీని 2 జూన్ 2020కు పొడిగిస్తూ జి.ఓ. నం. 58, 59, 76 క్రింద ప్రభుత్వం మరో మారు దరఖాస్తులను స్వీకరించిందని, జి.ఓ. నం. 58 క్రింద 1 లక్షా 20 వేల 357 దరఖాస్తులు, జి.ఓ. నం. 59 క్రింద 57 వేల 661 దరఖాస్తులు, జి.ఓ. నం. 76 క్రింద 11 వేల 810 దరఖాస్తులు వచ్చాయని, క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టేందుకు బృందాలను ఏర్పాటు చేసి నెలరోజుల వ్యవధిలో క్షేత్రస్థాయి విచారణ ద్వారా అర్హులను ఎంపిక చేయాలని తెలిపారు.జి.ఓ. నం. 118 క్రింద పెండింగ్ ఉన్న దరఖాస్తులను 15 రోజులలోగా పూర్తి చేయాలని అన్నారు.

**పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయడం కోసం చర్యలు : జిల్లా కలెక్టర్**

జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ జి.ఓ. నం.59 క్రింద 2 వేల 819 దరఖాస్తులు వచ్చాయని, ఈ దరఖాస్తుల పరిశీలన కొరకు 7 బృందాలను నియమించడం జరిగిందని, 20 రోజులలోగా పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి నివేదిక అందిస్తామని తెలిపారు. జి.ఓ. నం. 76 క్రింద సింగరేణి స్థలాలలో నివాసం ఏర్పాటు చేసుకున్న వారి నుండి భూ క్రమబద్ధీకరణ కొరకు 674 దరఖాస్తులు వచ్చాయని, 370 మంది లబ్దిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని, 270 దరఖాస్తులు రిజిస్ట్రేషన్ కొరకు పెండింగ్లో ఉన్నాయని, త్వరగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. మధుసూదన్ నాయక్, మంచిర్యాల, బెల్లంపల్లి రాజస్వ మండల అధికారులు దానరి వేణు, శ్యామలాదేవి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మండల స్థాయి ముదిరాజ్ మహాసభల సన్నాహక సమావేశం



శంకరపట్నం జూలై 07 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కేంద్రంలోనీ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం ముదిరాజ్ మహాసభల మండల స్థాయి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ముదిరాజ్ మహాసభల ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు గుర్రాల మల్లేశం హాజరై మాట్లాడుతూ ముదిరాజుల ఐక్యత కొరకు రానున్న రోజుల్లో అన్ని అన్ని మండలాల్లో కమిటీలు వేయడం జరుగుతుందని, త్వరలో శంకరపట్నంలో మండల కమిటీ వేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మత్స్యశాఖ చైర్మన్ పోలు లక్ష్మణ్, జిల్లా మాజీ అధ్యక్షుడు పిట్టల రవీందర్, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పల్లె స్వరూప, ముదిరాజ్ యువత జిల్లా అధ్యక్షుడు పండుగ బాలు, కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జ్ పండుగ నాగరాజు, మానకొండూరు నియోజకవర్గం ఇంచార్జ్ గూళ్ల రాజు జిల్లా నాయకులు రావిచెట్టి చంద్రయ్య, రవీందర్, నూనె అశోక్, పూదరి రాజు, మండల యూత్ అధ్యక్షుడు పోలు భరత్, కేశవపట్నం గ్రామ అధ్యక్షుడు నూనె రవి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమ్మెపై ప్రభుత్వం స్పందించాలి

**ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి**



ఎర్రుపాలెం జులై 7 ప్రజా పాలన ప్రతినిధి:గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించి వారి శ్రమను గౌరవించాలని మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు... 17 డిమాండ్ల పరిస్కారం కోరుతూ గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్స్ జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మండల ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన నిరసన శిభిరాన్ని శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ బృందం సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు... ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్ రెడ్డి, మాజీ భద్రాచలం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ అయిలూరి వెంకటేశ్వర రెడ్డి, ఉపాధ్యాక్షులు శీలం శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు అనుమోలు కృష్ణారావు, సొసైటీ వైస్ చైర్మన్ కడియం శ్రీనివాసరావు, మధిర నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దేవరకొండ రాజీవ్ గాంధీ, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుడేటి బాబురావు, దేవరకొండ వెంకటరత్నం, నండ్రు జనార్ధన్, యన్నం పిచ్చిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేవరకొండ శ్రీనివాసరావు, బీసీ సెల్ అధ్యక్షులు కోటపాటి పాండురంగారావు, సర్పంచులు వెర్రు వెంకట్రావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు బాణావథ్ శ్రీనివాసరావు, ఉప సర్పంచ్ దేవరకొండ అనిల్ కుమార్ కంచర్ల వెంకట నరసయ్య సగ్గుర్తి వెంకటనారాయణ, సామల నర్సిరెడ్డి, శ్రీపాల శెట్టి శ్రీను, గాంధీ పదం అధ్యక్షులు రావూరి నాగబాబు, పసుపులేటి వెంకటనారాయణ, కోట కృష్ణయ్య, పిల్లి బోసు, గద్దల రాబర్ట్, నాగిరెడ్డి శ్రీను, తక్కెలపాటి వెంకటేశ్వరరావు, ఎర్రమల వెంకటరెడ్డి, సూరంసెట్టి రాజేష్, తదితరు నాయకులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

**పిడిఎస్యు అధ్యక్ష కార్యదర్శి కళ్యాణ్, తిరుపతి జిల్లా కలెక్టర్ హేమంత్ బోర్కడేకు వినతి**



ఆసిఫాబాద్ జిల్లా జులై 7 (ప్రజాపాలన,సతినిధి) : ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రైవేట్ పాఠశాలల్లో విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, పిడిఎస్యు ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పిడిఎస్యు జిల్లా అధ్యక్ష కార్యదర్శి భౌరే కళ్యాణ్, జగజంపుల తిరుపతి లు మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై నెల రోజులు గడుస్తున్నా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించడంలో జిల్లా విద్యాధికారులు తీవ్రంగా విఫలం చెందారన్నారు. విద్యాశాఖ విద్యార్థులకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్, పూర్తిస్థాయిలో అందించే పరిస్థితి రాష్ట్రవ్యాప్తంగా లేదన్నారు. విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్, పోస్టులను భర్తీ చేయడం లేదన్నారు. జిల్లాలో 15 మండలాలు ఉంటే కేవలం 6 గురు మండల విద్యాధికారులు మాత్రమే ఉన్నారని అన్నారు. ప్రైవేట్ ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా ఫీజుల దోపిడీ చేస్తూ పేద మధ్యతరగతి విద్యార్థుల తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం.ఇప్పటికైనా విద్యారంగ సమస్యలన్నీ పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనిపక్షంలో పీడీఎస్యు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు ప్రదీప్, విలాస్, హరిచంద్ర ప్రసాద్, శ్యామ్, దాసు, నితిన్,తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలి

**పంచాయతీ కార్మికుల సమ్మెకు సంఘీభావం తెలిపిన మండల తెలుగుదేశం నాయకులు**



బోనకల్, జులై 7 ప్రజా పాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం నందు గత రెండు రోజులుగా కొనసాగుతున్న గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మెకు శుక్రవారం మండల తెలుగుదేశం నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల గా పనిచేసే వారిని ని పర్మినెంట్ చేస్తామని ఇంతకు ముందు చెప్పి ఇంతవరకు వారిని పర్మినెంట్ చెయ్యకుండా వారికి అరకొర జీతాలతో వాళ్ళు బ్రతుకు వెళ్ళదీయవలసి వస్తుందనీ, భార్య, పిల్లలను పోషించుకునే పరిస్థితి లేదనీ, పిల్లలను చదివించు కోలేక పోతున్నారనీ, వాళ్ళని రెగ్యులర్ చేసి 19000/- జీతం ప్రకటించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుంది. కార్మికులు గా పనిచేసే వాళ్ళు ప్రమాదవశాస్తు చనిపోతే వారికి ప్రమాద భీమను 500000/-లక్షలు 1000000/-ఎక్స్రగ్రెషియా ఇవ్వాలనీ, చనిపోయిన వారి కుటుంబ సభ్యులలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలనీ, రెగ్యులర్ ఉద్యోగులకు ఎలా సెలవులు ఇస్తున్నారో వీరికి కూడా అలాగే సెలవులు ఇవ్వాలనీ, పంచాయతీ నిర్వహించే కార్యక్రమాలు అన్ని నిలిచిపోయినాయని, కావున వెంటనే రాష్ట్ర ప్రభుత్వం వారి న్యాయమైన కోరికలను నెరవేర్చాలని బోనకల్ మండల తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమం లో,మండల కన్వీనర్ రావుట్ల. సత్యనారాయణ ,జిల్లా రైతుఅధ్యక్షులు నందమూరి. సత్యనారాయణ, రాష్ట్ర గిరిజన నాయకులు బానోత్ శివలా నాయక్,మండల కార్యదర్శి మరీదు బరకయ్య,జిల్లా నాయకులు మామిళ్ళ. కోటేశ్వరరావు తెలుగు యువత జిల్లా కార్యదర్శి మైనేని రవికుమార్, ఎస్. సి సెల్ మండల నాయకులు యేసుపోగు నాగేశ్వరరావు,మండల నాయకులు తూము పురుషోత్తరావు, యువత నాయకులు మండేపూడి. గొర్కె, రావినూతల గ్రామ కార్యదర్శి చిత్రాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల దీక్షకు సర్పంచ్ సైదా నాయక్ సంఘీభావం

**పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్షత చూపుతోంది**



మండల వ్యాప్తంగా 22 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్లు శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద కొనసాగిస్తున్న రెండవ రోజు సమ్మె లో మండల పంచాయతీ కార్మికుల మండల కార్యదర్శి అంతోటి రమేష్ కు దండ వేసి బోనకల్ సర్పంచ్ భూక్యా సైదా నాయక్ తన సంఘీభావం తెలియజేస్తు వారితో పాటు దీక్షలో కూర్చున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ సైదా నాయక్ మాట్లాడుతూ వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలనీ కోరారు. అరకొర వేతనాలతో ఇబ్బందిపడుతున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి 11వ పిఆర్ సి లో నిర్ణయించిన విధంగా కనీస మూలవేతనం రూ. 19000/- వెంటనే చెల్లించాలని, తాత్కాలిక సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, అర్హులైన బిల్ కలెక్టర్లను పంచాయితీ సహాయ కార్యదర్శులుగా నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెంచాలి



గ్రామపంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచాలని, ఇతర చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలనీ ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు డి. శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల నిరవధిక సమ్మె లో భాగంగా శుక్రవారం బోనకల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దీక్ష శిబిరాన్ని వారు సందర్శించి ప్రసంగిస్తూ.గ్రామపంచా తెలంగాణ రాష్ట్రంలోని 12,769 గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సుమారు 50 వేల మంది గ్రామపంచాయతీ కార్మికులకు వారి శ్రమకు తగ్గ ఫలితం అందడం లేదని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద భీమా లాంటి చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కూడా అమలు కావడం లేదని అన్నారు. శ్రమకు తగ్గ ఫలితం ఇవ్వాలని, చట్టబద్ధ హక్కులు, సౌకర్యాలు కల్పించాలని రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ కార్మిక సంఘాలు జాయింట్ యాక్షన్ కమిటీగా ఏర్పడి జేఏసీ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యదర్శుల నుండి పంచాయతీరాజ్ కమిషనర్ దాకా వినతి పత్రాలు ఇచ్చి, ఆందోళనలు నిర్వహించి గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వానికి తెలియజేసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేకపోవడం వలన తప్పనిసరి పరిస్థితులలో జులై 6 నుండి గ్రామపంచాయతీ కార్మికులు నిరవధిక సమ్మెకు పోవాల్సి వస్తుందని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెకు అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతుని తెలియజేసి సహకరించాలని కోరారు. పిఆర్సీ నివేదిక ప్రకారం బేసిక్ వేతనం 19000 రూపాయలు చెల్లించాలని, అప్పటివరకు జీవో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు 15,600 రూపాయలు మిగతా సిబ్బందికి 19,500 రూపాయలు చెల్లించాలని, గ్రామపంచాయతీ కార్మికుల వేతనాల కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని, ట్రెజరరీ ల ద్వారా వేతనాలు చెల్లించాలని, పీఎఫ్, ఇఎస్ఐ, సౌకర్యాలు కల్పించాలని, జీవో నెంబర్ 51 సవరించి, మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, పాత కేటగిరిలన్నిటిని యధావిధిగా కొనసాగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శులుగా నియమించాలని విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబానికి 10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వం ఇవ్వాలని, ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబ సభ్యులలో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలి, సహజ మరణానికి ఇన్సూరెన్స్ పథకాన్ని ఐదు లక్షలకు పెంచాలి, వయస్సు మీరిందనే సాకుతో కార్మికులను మార్చితే ఆ కుటుంబంలోని ఒకరికి ఉద్యోగం కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ గా 5 లక్షలు ఇవ్వాలని తదితర సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. ఈ సమ్మెకు మద్దతుగా లిఐఎఫ్టియు ఖమ్మంజిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్కే లాల్మియాలి పాల్గొని ప్రసంగిస్తూ పెరుగుతున్ననిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా గ్రామపంచాయతీ కార్మికుల యొక్క జీతాలను పెంచాలని ప్రమాద బీమా ని అమలు చేయాలని జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

## భూ సమస్యలు పరిష్కరిస్తాం: కలెక్టర్ హరీష్



ఇబ్రహింపట్నం జూలై తేది 7 ప్రజాపాలన ప్రతినిధిభూ సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హరీష్ తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్.బి.నగర్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఎల్.బి.నగర్ శాసన సభ్యులు సుధీర్ రెడ్డి మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజక వర్గంలో జి.ఓ. 58,59, 118 వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని, పేద, మధ్య తరగతి కుటుంబాల వారు దరఖాస్తు చేసుకున్నారని వారికి అన్యాయం జరగకుండా, సమస్యలను పరిష్కరించాలని, నియోజక వర్గంలో ఉన్న మిగతా సమస్యలను కూడా పరిష్కరించేందుకు చర్యలను తీసుకోవాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్బంగా కలెక్టర్ హరీశ్ మాట్లాడుతూ ఎల్.బి.నగర్ నియోజక వర్గంలో జి.ఓ. 58,59, 118 వచ్చిన దరఖాస్తులను త్వరగా పరిష్కరించేందుకు చర్యలను చేపడతామని, ఎవరికి అన్యాయం జరగకుండా పరిష్కరిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ తిరుపతి రావు, ఆర్డీఓలు వెంకటాచారి, సూరజ్, తహసిల్దారులు జయశ్రీ, సంధ్యా, ఎడి సర్వే ల్యాండ్ శ్రీనివాస్, పరిశ్రమల జి.ఎం. రాజేశ్వర్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిపోయిన నిరుపేద వికలాంగుడి ఇల్లు



శంకరపట్నం జూలై 07 ప్రజాపాలన రిపోర్టర్:శంకరపట్నం మండలం చింతలపల్లి గ్రామంలో గురువారం కురిసిన వర్షానికి బొంతల రవి అనే వికలాంగుడి ఇల్లు పాక్షికంగా కూలిపోయింది. మానసిక వికలాంగుడైన తన కుమారుడు ఇద్దరు కుమార్తెలు భార్యతో సహా రవి అదే ఇంట్లో గత కొంతకాలంగా నివసిస్తున్నాడు. గురువారం కురిసిన వర్షానికి ఇంటి గోడలు కూలిపోవడంతో నిరుపేద కుటుంబానికి చెందిన రవి దయనీయ స్థితిలో ఉన్నాడు. ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరుతున్నారు.

## పువ్వాడను పరామర్శించిన చైర్మన్ ప్రదీప్ రెడ్డి..



తల్లాడ, జులై 7 (ప్రజా పాలన న్యూస్):సిపిఐ పార్టీ జాతీయ నాయకులు పువ్వాడ నాగేశ్వరావును డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణంతో కలిసి కుర్నవల్లి సొసైటీ చైర్మన్ అయిలూరి ప్రదీప్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు, ఖమ్మంలోని ఆయన నివాసంలో పరామర్శించిన అనంతరం ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు, ఈ సందర్భంగా డిసిసిబిలో జరుగుతున్న లావాదేవీలు, అభివృద్ధి గురించి అడిగి తెలుసుకున్నారు.

## మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన జడ్పీ చైర్మన్



బోనకల్ , జులై 7 ప్రజా పాలన ప్రతినిధి:మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి,నారాయణపురం గ్రామం లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలకు జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరీ చేసిన ప్రతి గ్రామపంచాయితీ 10లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేసిన దానిలో భాగంగా శుక్రవారం బ్రాహ్మణపల్లి గ్రామం లో 10లక్షలు,నారాయణపురం గ్రామంలో 10లక్షలు అంచనగల సీసీ రోడ్లకు మండల,స్తానిక ప్రజాప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బోడేపూడి వేణుమాధవ్, ఎంపీపీ కంకణాల సౌభాగ్యం, నారాయణపురం సర్పంచ్ సాదినేని చంద్రకళ, బ్రాహ్మణపల్లి సర్పంచ్ రవీందర్ ,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, బిఆర్ఎస్ మండల కార్యదర్శి మోదుగుల నాగేశ్వరరావు, మండల రైతు బంధు కన్వీనర్ వేమూరి ప్రసాద్, మాజీ జెడ్పిటిసి బానోత్ కొండ, వివిధ హెూదాల్లో ఉన్న ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెండవ రోజు కొనసాగుతున్న పంచాయితీ సిబ్బంది సమ్మె



శంకరపట్నం జూలై 07 ప్రజాపాలన రిపోర్టర్:రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది నిర్వహిస్తున్న నిరవధిక సమ్మెను శంకరపట్నం మండల కేంద్రంలో మండలంలోని అన్ని గ్రామాల పంచాయతీ సిబ్బంది రెండవ రోజు కొనసాగిస్తున్నారు. ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను నెరవేర్చే అంతవరకు ఈ సమ్మె కొనసాగిస్తామని సిఐటియు జిల్లా అద్యక్షుడు రాచర్ల మల్లేశం తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పరిసరాలు శుభ్రత తోప్రతి ఇంటా ఆరోగ్యంతో ఉండాలి: మున్సిపల్ చైర్మన్ మొండితోకలత



మధిర జూలై 8 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో శుక్రవారం నాడుజిల్లా కలెక్టర్ ఆదేశాలమేరకు వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి మంగళవారం మరియు శుక్రవారం డ్రైడే కార్యక్రమములో భాగముగా ఈ రోజు మధిర మున్సిపల్ చైర్ పర్సన్ మొండితోక లత మరియు కమిషనర్ రమాదేవి 4 మరియు 19 వార్డులలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమము నిర్వహించడం జరిగినది. డెంగ్యూ, మలేరియా మరియు టైపాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా పట్టణ ప్రజలందరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని చైర్ పర్సన్ కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జ్ లు, మెప్మా ఆర్పీ లు మరియు ఆశ వర్కర్ లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రేపు ఎస్ సి, ఎస్ టి, ఓబీసీ సమస్యలపై జాతీయ సదస్సు...




హైదరాబాద్ (ప్రజాపాలన ప్రతినిధి): స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్ళు దాటినా ఎస్ సి, ఎస్ టి, బీసీ లు రాజ్యాంగం కల్పించిన హక్కుల్ని సాధించలేక పోయారని రేపు ఖైరతాబాద్ లోని మోక్షగుండం విశ్వేశ్వరయ్య భవన్ లో ఎస్ సి, ఎస్ టి, ఓబీసీ సమస్యలపై జాతీయ సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆలిండియా ఎస్ సి, ఎస్ టి, హక్కుల పరిరక్షణ సంఘం అధ్యక్షుడు జి. మురళీధర్ రావు తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలతో సంబంధం లేకుండా మేధావులతో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఈ సదస్సు కు ముఖ్య అతిధిగా ఎ సి బి జాయింట్ డైరెక్టర్ డాక్టర్ చేతన పాల్గొంటున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్ సి, ఎస్ టి, బీసీ లకు తమకు చేస్తున్న అన్యాయాలను ఈ సదస్సు ధ్యేయం అన్నారు. చిన్న చిన్న సంక్షేమ పథకాలతో కాలం వెల్లబుచ్చుతున్నారని, రాజ్యాంగం ప్రకారం విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు అందరికి సమాన హక్కులు కల్పించాలన్నారు. జనాభా దామాషా ప్రకారం మేమెంతో మాకంత ఇవ్వాలని ఈ సదస్సు వేదికగా తమ నిరసనను ప్రభుత్వాలకు తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జి. మురళీధర్ రావు, ఎ. శివరాజ్, ఆర్. చంద్రశేఖర్, పి. యాదగిరి, ఆదర్శ ఫౌండేషన్ నిర్వాహకులు కుసుమ భోగరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా ఉన్న స్తంభాన్ని జరపాలని సర్పంచ్ కి వినతి



తల్లాడ, జులై 7 (ప్రజాపాలన న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ఎన్ఎస్పి కాలువ బ్రిడ్జి పక్కన ఉన్న స్తంభాన్ని పక్కకు జరపాలని గ్రామ సర్పంచ్ మారెళ్ళ మమతకు స్థానిక రిపోర్టర్ గొల్ల ప్రశాంత్ శుక్రవారం వినతిపత్రం అందించారు. రోడ్డుకు మధ్యలో స్తంభం ఉండటంవల్ల వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని వినతిలో పేర్కొన్నారు. దీంతో వాహనాలు వెళ్లాలంటే ప్రజల అవస్థలు పడుతున్నారని, తక్షణమే స్తంభాన్ని పక్కకు జరిపి ఏర్పాటు చేయాలని కోరారు. దీనికి స్పందించిన సర్పంచ్ మారెళ్ళ మమత, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జున్ రావు దంపతులు ఈ విషయాన్ని విద్యుత్ శాఖ అధికారులకు తెలియజేసి జరిపేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు.

## ప్రజా సమస్యలు తక్షణమే పరిష్కరించాలి



ఇబ్రహింపట్నం జూలై తేది 7 ప్రజాపాలన ప్రతినిధి: ఇబ్రహీంపట్నం. గ్రామ పంచాయతీ కార్మికుల హక్కులను కాపాడటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐటీయూసీ సిఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి యాదయ్య అన్నారు. ఇబ్రహీంపట్నంలో గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు ఆయన మద్దతు ప్రకటించడంతోపాటు వారిని ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఓరుగంటి యాదయ్య మాట్లాడుతూ దళిత బలహీన వర్గాల వారు గ్రామపంచాయతీ కార్మికులకు పనిచేస్తున్నారని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించడంలో చిన్నచూపు చూస్తుందని అన్నారు. వారికి కనీస వేతనం రూ. 26000 వేలు ఇవ్వవలసి ఉండగా కేవలం రూ. 8500/- ఇవ్వడం దారుణమని అన్నారు, పొద్దంతా గొడ్డు చాకిరీ చేసిన వారికి కనీస వేతనం గిట్టుబాటు కాకపోవడం వలన వారి కుటుంబాలు పస్తులతో జీవిస్తున్నాయని అన్నారు.. వారికి వెంటనే ఈఎస్,పిఎఫ్ అమలు చేయడంతో పాటు మల్టీపర్పస్ పని విధానాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వారి సమస్యలను పరిష్కరించడం కోసం వెంటనే రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెకు సిపిఐ మండల కార్యదర్శి పూల యాదయ్య, బుగ్గ రాములు, బిక్షపతి, గ్రామపంచాయితీ కార్మికులు మద్దతు ప్రకటించారు.

## గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల రాష్ట్ర వ్యాప్త సమ్మెను ఉధృతం చేస్తాం



ఇబ్రహింపట్నం జూలై తేది 7ప్రజాపాలన ప్రతినిధి: సిఐటియు ఆధ్వర్యంలో రెండవ రోజుగ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం పూర్తిగా మద్దతు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సమ్మెకు మద్దతు తెలిపి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎస్ చందు నాయక్ గార్లు మాట్లాడుతూ గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మినెంట్ చేసి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికులను పర్మిట్ చేసి, వేతనాలు పెంచాలన్నారు. అనేక సంవత్సరాలుగా గ్రామాలలో సేవ చేస్తున్న సిబ్బందికి తక్షణమే పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు అమలు చేయాలి. 11వ పిఆర్సి లో నిర్ణయించిన మినిమం బేసిక్ రూ. 19000/- వేతనం చెల్లించాలి. ఆలోపు జీవో నెంబర్ 60 ప్రకారం గ్రామ పంచాయతీ సిబ్బందికి కేటగిరి వారిగా వేతనాలు ఇవ్వాలన్నారు. ప్రమాదంలో మరణించిన కార్మికుని కుటుంబానికి ప్రభుత్వమే 10 లక్షల నష్టపరిహారం ఇవ్వాలి. జీవో నెంబర్ 51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలి. పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా, గ్రాట్యూటీ, గుర్తింపు కార్డులు ఇవ్వాలి. ఆదివారం, పండగ సెలవులు, జాతీయ సెలవు దినాలను అమలు చేయాలి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి. ఎనిమిది గంటల పనిదినాలను అమలు చేయాలని వారు తెలిపారు. చట్టబద్ధంగా చేస్తున్న సమ్మెకు ప్రభుత్వం వెంటనే స్పందించి గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కారోబార్లు నరేందర్ రవి రాము కృష్ణ శరణం లాలయ్య బాలు అంజయ్య జగన్ పరమేష్ లింగం కార్మికుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పశువుల ఉత్పత్తి నిర్వాహణపై అవగాహన కల్పించిన అధికారులు



ఇబ్రహీంపట్నం జులై తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి: మంచాల మండల పరిధిలోని చిత్తాపూర్ గ్రామంలో సర్పంచ్ బొడ్డు నాగరాజు ఆధ్వర్యంలో కృషి విజ్ఞాన కేంద్రం రంగారెడ్డి జిల్లా కేంద్రియ మెట్ట వ్యవసాయ పరిశోధన సంస్థ వాటర్ సంస్థ సంయుక్తంగా వ్యవసాయ యాంత్రికరణ పశువుల ఉత్పత్తి నిర్వహణపై అవగాహన శిక్షణా కార్యక్రమం రెండు రోజులు జరిగింది ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ ఏర్పుల చంద్రయ్య కె.వి.కె రమణ విజయ్ కుమార్ రామకృష్ణ వాటర్ సంస్థ చెన్నయ్య కృష్ణ గౌడ్ అన్నపూర్ణ రైతు సంఘాలు ప్రతినిధులు సుధాకర్ లింగం శ్రీనివాస్ రైతులు మహిళా రైతు పాల్గొన్నారు.

## ఒగ్గు కళాకారులకు భవన నిర్మించుకోవడానికి 200 చదరపు కేటాయించిన చెర్మెన్ కప్పరి స్రవంతి



ఇబ్రహీంపట్నం జులై తేదీ 7 ప్రజాపాలన ప్రతినిధి :ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీలో ఒగ్గు కళాకారుల భవనము నిర్మించుకోవడానికి సర్వేనెంబర్ 43/పిలో 200 చదరపు గజాల స్థలం కేటాయిస్తూ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు తీర్మానం చేయడంతో మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు ని శాలువతో సత్కరించి, వైస్ చైర్మన్, కౌన్సిలర్స్, కో ఆప్షన్ నెంబర్లకి, అధికారులకి ఒగ్గు కళాకారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన అధ్యక్షుడు పట్నం ఐలయ్య, ఉపాదాక్షుడు పట్నం శంకరయ్య, కోశాధికారి కోషిక లింగం, కార్య నిర్వాహకుడు జమ్మ మల్లేష్, సభ్యులు కోరే శ్రీశైలం, కుండే లింగం. తదితరులు పాల్గొన్నారు.

## అన్నాతమ్ములు అక్క చెల్లెల్లు ఫికర్ చేయకండ్రి: అవినాష్ అన్న వస్తుండ్రు పల్లె పల్లెకు పట్నం అవినాష్ రెడ్డి





ప్రజాపాలన ప్రతినిధి షాబాద్: షాబాద్ మండలంలోని అంతారం కురువగూడ బోడంపహాడ్ అప్ప రెడ్డి గూడ గ్రామాల్లో పల్లె పల్లెకు పట్నం అవినాష్ రెడ్డి కార్యక్రమంలో భాగంగా జెండాను ఎగరవేసి కొబ్బరికాయలు కొట్టడం జరిగింది అనంతరం ఆ గ్రామాల్లో నివసించేటటువంటి ప్రజలను నేరుగా గ్రామాల్లో ఉండే సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేవా అదేవిధంగా ఇంకా గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తెలియజేయాలని అన్నారు ఈ సందర్భంగా జడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి మాట్లాడుతూ ఈ నాలుగు గ్రామాలు తిరిగి చూశాక పెద్దపెద్ద సమస్యలేవి లేవని అర్థమవుతుంది అని అన్నారు దాదాపు 80శాతం పెద్ద పెద్ద పనులు పూర్తి చేసుకుని ఇంకా అక్కడక్కడ కొన్ని చిన్న సమస్యలు ఉన్నాయని అన్నారు అందులో ముఖ్యంగా కొత్తగా రావాల్సిన పింఛన్లు కొన్ని రిజెక్ట్ అయిన పింఛన్లు విద్యుత్ సమస్యలు చిన్నచిన్న గల్లీలో సిసి రోడ్లు అండర్ డ్రైనేజీలు ఇలా చిన్నచిన్న సమస్యలు మాత్రమే మిగిలి ఉన్నాయి అవి తొందరలోనే పూర్తి చేస్తానని అన్నారు ప్రజలు ఏమాత్రం చింతించకూడదు నేను ఒకసారి మాట ఇస్తే ఆ సమస్య పూర్తిచేసే వరకు విడిచి పెట్టానని అన్నారు ఈ సమస్యలు వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గూడూరు నర్సింగ్ రావు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ చల్ల శేఖర్ రెడ్డి కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా జనరల్ సెక్రెటరీ శ్రీరామ్ రెడ్డి సుధాకర్ రెడ్డి రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి అంతారం యాదమ్మ జంగయ్య బోడంపహాడ్ కృష్ణారెడ్డి కురువ గూడ సర్పంచ్ సంధ్య మల్లికార్జున్ అప్పరెడ్డి గూడ సర్పంచ్ పూజిత శ్రీనివాస్ గౌడ్ ఎంపీటీసీ సరళ రామచంద్ర రెడ్డి ఇనాయత్ ముక్రమ్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామ కమిటీ అధ్యక్షులు ఉపాధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్న పేద కుటుంబం



శంకరపట్నం జూలై 07 ప్రజాపాలన రిపోర్టర్: శంకరపట్నం మండల కన్నపూర్ గ్రామానికి చెందిన దేవునూరి సమ్మయ్య అలుగునూర్ లోని ఓ పెట్రోల్ బంకులో పనిచేస్తు గురువారం పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తున్న సమయంలో మానకొండూరు మండలం చెంజర్ల గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతొ తీవ్ర గాయాలు అయ్యాయి. స్థానికులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. నిరుపేద కుటుంబానికి చెందిన సమ్మయ్య కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తు, దాతలను అర్థిస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో మధిరకు చెందిన దంపతుల మృతిచిల్లకల్లు ప్రాంతంలో స్కూటీని ఢీకొన్న లారీ



మధిర జూలై 7 ప్రజాపాలన ప్రతినిధి మున్సిపాలిటీ పరిధిలో మధిరకు చెందిన రోడ్డు ప్రమాదంలో దంపతులు మృతి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ జిల్లా చిల్లకల్లు ప్రాంతంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మధిర పట్టణానికి చెందిన దంపతులిరువురు మృతి చెందినట్లు తెలిసింది. మృతులు మధిర పట్టణంలోని రామాలయం రోడ్డులో కిరాణా దుకాణాన్ని నిర్వహించుకుంటూ జీవన సాగిస్తున్నారు గురువారం వీరుకున్న స్కూటీ పై తన ఐదేళ్ల కూతురుతో కలిసి వెళ్తున్న సందర్భంగా ఎదురుగా వస్తున్న లారీ ఢీకొనడంతో ప్రమాదం చోటు చేసుకున్నట్లు సమాచారం. ఈ ప్రమాదంలో మృతుడు సిద్ధంశెట్టి రాధాకృష్ణ ఇతని భార్య ప్రమాద స్థలంలో అక్కడికక్కడే మృతి చెందారు వీరి కూతురు కు స్వల్ప గాయాలు కావడం తో స్థానికులు ప్రథమ చికిత్స నిర్వహించారు. చిలకల పోలీసులు సంఘటన చేరుకొని పంచనామా నిర్వహించి మృతదేహాలను పోస్టుమార్టం జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు గతంలో పట్టణంలోని టీవీఎం స్కూల్ ప్రాంతంలో పాన్ షాపు నిర్వహించేవాడు. మృదు స్వభావి గా మంచితనంతో అందరిని పలకరించే రాధాకృష్ణ మృతి పట్ల వారి కుటుంబంలో పట్టణంలో విషాద ఛాయలు అలుముకున్నాయి .

## పంచాయతి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయండి



మధిర, జులై 7 ప్రజా పాలన ప్రతినిధి గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించి వారి శ్రమను గౌరవించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిమాండ్ల పరిస్కారం కోరుతూ గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్స్ జేఏసీ చేపట్టిన నిరవధిక సమ్మె మండల రెవెన్యూ కార్యాలయం ఎదుటఏర్పాటు చేసిన నిరసన శిభిరాన్ని శుక్రవారం సిపిఐ బృందం సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ డివిజన్ కార్యదర్శిచెరుకూరివెంకటేశ్వరరావు, ఏఐటియుసి మండల నాయకులు వుట్ల రామకృష్ణ, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు శీలువేరు శ్రీనివాసరావు, అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.


## లక్ష్మీ కార్తీకకి మెరుగైన వైద్యం అందించాలి

**లక్ష్మి కార్తీక పరిస్థితిని భట్టి కి వివరించిన వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోన ధని కుమార్**



మధిర రూరల్ జూలై 8 ప్రజా పాలన ప్రతినిధిలక్ష్మీ కార్తీకని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన జగ్గయ్యపేట పోలీసులు ఖమ్మం ప్రభుత్వాసుపత్రి సూపరిండెంట్ తో మాట్లాడిన భట్టిపాపకి మెరుగైన వైద్యం అందించాలని ఖమ్మం వైద్యులకు సూచించిన సీఎల్పీ లీడర్ భట్టిచిల్లకల్లులో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన లక్ష్మీ కార్తీకకి మెరుగైన వైద్యం అందించాలని, మధిర శాసనసభ్యులు సిఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క ఖమ్మం వైద్యులకు సూచించారు. రోడ్డు ప్రమాదంలో తల్లిదండ్రులు రాధాకృష్ణ లీల మృతి చెందగా, ఐదేళ్ల లక్ష్మి కార్తీక గాయాలతో బయటపడ్డారు. ఖమ్మంలో వైద్య సేవలు పొందుతున్న లక్ష్మీ కార్తీకను మధిర కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోనా ధని కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కోన ధని కుమార్ పాప ఆరోగ్యం పరిస్థితిని సీఎల్పీ లీడర్ మల్లు భట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లడంతో, తక్షణమే మల్లు భట్టి విక్రమార్క స్పందించి లక్ష్మి కార్తీకకి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట భట్టి పిఎ శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు సిద్ధంశెట్టి సందీప్ ఉన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న మేయర్ కార్పొరేటర్లు



మేడిపల్లి, జూలై 7 (ప్రజాపాలన ప్రతినిధి): పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి 3వ కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, కార్పొరేటర్లు దొంతిరి హరిశంకర్ రెడ్డి, యంపల్ల అనంతరెడ్డి, డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



## డిజప్పాయింట్ చేస్తున్న అనిరుద్.?




మన సౌత్ ఇండియా సినిమా దగ్గర మ్యూజిక్ కి ఎంత ప్రాధాన్యత ఉంటుందో తెలిసిందే. ఓ సినిమాలో సంగీతం ఇప్పుడు ఆ చిత్రానికి చాలా మేజర్ రోల్ పోషిస్తున్నాయి. మరి ఇప్పుడు ఎరా లో అయితే తమిళ్ నుంచి యంగ్ అండ్ టాలెంటెడ్ మ్యూజిక్ దర్శకుడు అనిరుద్ శకం నడుస్తుండగా ఇప్పుడు అయితే అనిరుద్ మ్యూజిక్ విషయంలో మూవీ లవర్స్ లో టాక్ నడుస్తుంది. అనిరుద్ ఈ మధ్య కాలంలో ఇచ్చిన ఫస్ట్ సింగిల్స్ కానీ పలు చిత్రాలకు బ్యాక్గ్రౌండ్ స్కోర్ లు కానీ సెన్సేషన్ ని సెట్ చేసాయి. కానీ లేటెస్ట్ గా ఎంతో హైప్ ఉన్న చిత్రాలు "లియో" అలాగే ఇపుడు సూపర్ స్టార్ రజిని నటిస్తున్న చిత్రం "జైలర్" చిత్రాలు నుంచి ఫస్ట్ సింగిల్స్ రిలీజ్ కాగా ఇవి మాత్రం అనిరుద్ మార్క్ లో లేవనే టాక్ ఎక్కువగా వినిపిస్తుంది. అనిరుద్ ఫస్ట్ సింగిల్ అంటే ఇన్స్టంట్ చార్ట్ బస్టర్ కానీ ఈ రెండు లేటెస్ట్ సాంగ్స్ కూడా అయితే యావరేజ్ గానే ఉండడంతో ఇక అనిరుద్ మ్యూజిక్ డౌన్ అవుతుంది అని టాక్ ఇపుడు మొదలైంది. మరి మళ్ళీ ఏదన్నా సాంగ్ కి సాలిడ్ కం బ్యాక్ ఇస్తాడో లేదో చూడాలి.


## "ప్రాజెక్ట్ కే" మేకర్స్ ప్రౌడ్ మూమెంట్.!




ఇప్పుడు పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ పేరు పాన్ ఇండియా వైడ్ గా తన బిగ్గెస్ట్ యాక్షన్ థ్రిల్లర్ "సలార్" తో మారు మోగుతూ ఉండగా ఈ భారీ చిత్రం తర్వాత ప్రభాస్ చేస్తున్న మరో బిగ్గెస్ట్ విజువల్ ట్రీట్ చిత్రం "ప్రాజెక్ట్ కే". అయితే దీనిని ఏకంగా వరల్డ్ క్లాస్ ప్రాజెక్ట్ గా మేకర్స్ అనౌన్స్ చేయగా ఇప్పుడు అదే రీతిలో ఈ చిత్రం దూసుకెళ్తుంది. మరి లేటెస్ట్ గా అయితే మేకర్స్ ఈ భారీ చిత్రం యూనిట్ ప్రపంచ ప్రఖ్యాత కామిక్ కాన్ ఇంటర్నేషనల్ వారితో టై అప్ అయ్యారు. మరి ఈ ఈవెంట్ కి టై అప్ అయ్యిన మొదటి ఇండియన్ సినిమాగా అయితే ఇప్పుడు ప్రాజెక్ట్ కే నిలిచింది. మరి ఈ జూలై 20న యూఎస్ లో జరిగే ఈవెంట్ లో అయితే ఈ భారీ చిత్రానికి సంబంధించి మరిన్ని ఇంట్రెస్టింగ్ అంశాలు రానున్నాయి. దీనితో ఈ ప్రౌడ్ మూమెంట్ ని అయితే నిర్మాణ సంస్థ వైజయంతి మూవీస్ వారు ఆనందంగా షేర్ చేసుకున్నారు. మొత్తానికి అయితే ఫ్యాన్స్ అంతా ఆ బిగ్ డే కోసం ఎగ్జైటింగ్ గా ఎదురు చూస్తున్నారు.

## సుశాంత్ సింగ్ ఆశపడిన పాత్రలో మరో స్టార్!

బాలీవుడ్ యువ నటుడు సుషాంత్ సింగ్ మరణం అభిమానుల్ని ఎంతగా కలచి వేసిందో చెప్పాల్సిన పనిలేదు. ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా వచ్చిన సుషాత్ సరిగ్గా పెద్ద స్టార్ గా ఎదుగుతోన్న సమయంలోనే అకాల మరణం ఎంతగానో బాధించింది. ఇక పరిశ్రమలో సుశాంత్ పెద్ద స్టార్ అవ్వాలని కలలు కనేవాడు. ఆ దిశగా ఓ పక్కా ప్రణాళికతో జర్నీ సాగిస్తున్నాడు. తనకంటూ కొన్ని ప్రత్యేకమైన సినిమాలు చేయాలని ఉండేది. అలాంటి సినిమాల్లో మురళీకాంత్ పేట్కర్ జీవితకథ ఒకటి. ఆర్మీలో అనుభవజ్ఞుడైనా క్రీడల్లో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారు ఈయన. అందుకు రాజకీయ కారణాలు సహా చాలానే




ఉన్నాయి. ఎదిగే క్రమంలో ఆయన ఎంతగా శ్రమించేవారు? అన్నది నేటి తరానికి ఎంతో స్పూర్తిదాయకం. అలాంటి వ్యక్తి జీవిత కథలో నటించాలని సుషాంత్ ఎప్పుడూ ఆశపడేవారు. ఓ సందర్భంలో తన కథలో నటించడాలని పబ్లిక్ గానే చెప్పాడు. అయితే ఆ కల నెరవేరకుండానే అస్తమయం అయ్యాడు. ఇప్పుడా లెజెండ్ బయోపిక్ లో నటించే అవకాశం మరో యువ నటుడు కార్తీక్ ఆర్యన్ అందుకున్నాడు. 'చందు చాంపియన్ 'టైటిల్ తో ఈ చిత్రాన్ని కబీర్ ఖాన్ తెరకెక్కిస్తున్నారు. ఈ పాత్ర కోసం ఆర్యన్ ఖాన్ ని ప్రత్యేకంగా సన్నదం చేసినట్లు తెలుస్తోంది. క్రీడల్లో ప్రత్యేకమైన శిక్షణ తీసుకున్నాడుట. ట్రైనింగ్ సమయంలో మురళీ పేట్కర్ ఎలా ఉండేవారు? అతని శిక్షణ ఎలా ఉండేది? రోజుకు ఎన్ని గంటలకు కష్టపడేవారు? ఆయనలో కమిట్ మెంట్ లెవల్స్ ఎలా ఉండేవి? వంటి అంశాలపై ప్రత్యేకంగా ఫోకస్ చేసి ఆర్యన్ ట్రైనింగ్ అయినట్లు చెబుతున్నారు. ఇందులో హీరోయిన్ పాత్రకు చాలా ప్రాధాన్యత ఉంది.

దీనిలో భాగంగా ఇప్పటికే చాలా మంది భామల్ని పరిశీలించారు. తుదిగా శ్రద్ధాకపూర్ ని తీసుకునే అవకాశం ఉందని వినిపిస్తుంది. ఈసినిమాకి సంబంధించి అన్ని పనులు పూర్తిచేసి వచ్చే ఏడాది జూన్ 14న రిలీజ్ చేయనున్నారు.

## 'సలార్' ఆయన పెద్ద పాజిటివ్ ఎలిమెంట్..!

కేజీఎఫ్ లో అనంత్ నాత్.. ప్రకాష్ రాజ్ లు కనిపించింది కొన్ని నిమిషాలు అయినా కూడా వారి పాత్రలు ఎంత పవర్ ఫుల్ గా ఉంటాయో అందరికి తెల్సిందే. ప్రస్తుతం కేజీఎఫ్ మేకర్ ప్రశాంత్ నీల్ 'సలార్' సినిమాను చేస్తున్నాడు. కేజీఎఫ్ మాదిరిగానే సలార్ కూడా రెండు పార్ట్ లుగా రాబోతున్నట్లుగా అధికారికంగా ప్రకటన వచ్చింది. సలార్ 1 టీజర్ తాజాగా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. టీజర్ లో సీనియర్ నటుడు టిను ఆనంద్ ఎక్కువ స్క్రీన్ స్పేస్ ను దక్కించుకున్నాడు. అంతే కాకుండా ఆయన డైలాగ్ కూడా టీజర్ స్థాయిని పెంచేసింది అనడంలో సందేహం లేదు. హీరో పాత్రను ఎలివేట్ చేయడం కోసం టిను ఆనంద్ తో చెప్పించిన డైనోసర్ డైలాగ్ అదిరి పోయింది. ఆ డైలాగ్ ఆయన కాకుండా మరెవ్వరు చెప్పినా కూడా అంత స్ట్రాంగ్ గా ఉండేది కాదు అంటూ నెటిజన్లు మాట్లాడుకుంటున్నారు. ఇదే సమయంలో టిను ఆనంద్ గురించి సోషల్ మీడియాలో.. ఇంటర్నెట్ లో తెగ వెతికేస్తున్నారు. టిను ఆనంద్ గతంలో తెలుగు లో పలు సినిమాల్లో కనిపించాడు. ముఖ్యంగా బాలయ్య నటించిన 'ఆదిత్య 369' సినిమా తో పాటు చిరంజీవి నటించిన 'అంజి' సినిమాల్లో కీలక పాత్రల్లో నటించాడు. ఆ తర్వాత సాహో.. సీతా రామం సినిమాల్లో కూడా కనిపించాడు. టిను ఆనంద్ కేవలం నటుడు మాత్రమే కాకుండా ఒక మంచి రచయిత ఇంకా దర్శకుడు అంటూ పలు సినిమాలతో నిరూపించుకున్నాడు. దర్శకత్వం మానేసి రెండు పదుల సంవత్సరాలు అవుతుంది. కానీ నటుడిగా మాత్రం ఈ వయసులో కూడా వచ్చిన ప్రతి ఒక్క ఆఫర్ ను సద్వినియోగం చేసుకుంటూ సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాడు. హిందీ ఇంకా సౌత్ ఇండియన్ భాషల్లో టిను ఆనంద్ ఈమధ్య చేసిన పాత్రలు మంచి పేరును తెచ్చుకున్నాయి. సలార్ సినిమాలో టిను ఆనంద్ పాత్ర ఎంత చిన్నది అయినా కూడా ఆయన ఉండటం అనేది సినిమాకు పాజిటివ్ బజ్ వచ్చేలా చేస్తుందని.. అంతే కాకుండా



ఆయన సినిమాకు ఒక పాజిటివ్ ఎలిమెంట్ గా ఉంటాడు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. సలార్ సినిమా మొదటి పార్ట్ సెప్టెంబర్ లో రానుండగా.. రెండవ పార్ట్ వచ్చే ఏడాది లో విడుదల అయ్యే అవకాశాలు ఉన్నాయి.


## మరో ఛాలెంజింగ్ రోల్ లో జాన్వీకపూర్!

బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ కెరీర్ ఆరంభంలోనే సాహసోపేతమైన రోల్స్ కి సై అంటోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే మాజీ వైమానిక దళ అధికారి గుంజన్ సక్సేనా జీవిత కథలో జాన్వీ కపూర్ నటించింది. ఇది జాన్వీకి ఎదురునై తొలిసవాల్. ఆ పాత్ర ఎంతగా శ్రమించిందో తెలిసిందే. పైలెట్ పాత్ర కొసం ప్రత్యేక శిక్షణ తీసుకుంది...గుంజన్ ఆహార్యాన్ని...పాత్ర ఆత్మని పట్టుకోవడానికి జాన్వీ రేయింబవళు శ్రమించాల్సి వచ్చింది. ఇక ఆన్ సెట్స్ షూట్ సమయంలోనూ ఎన్నో సవాళ్లను ఎదుర్కొంది. అప్పటివరకూ ఏ సినిమా కోసం అంతగా కష్టపడలేదు. జాన్విని తొలిసారి గుంజన్ సక్సేనా రోల్ తో అడుగడుగానా సవాల్ ఎదుర్కోవాల్సి వచ్చింది. సినిమా ఆశించిన



ఫలితాలు సాధించనప్పటికీ జాన్వీ కష్టానికి తగ్గ గుర్తింపు దక్కింది. ఈ నేపథ్యంలో తాజాగా జాన్వీ మరో సాహసోపేతమైన పాత్రలో నటిస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. జాన్వీ కపూర్ ప్రధాన పాత్రలు సుదాన్షు సరియా దర్శకత్వంలో 'ఉలర్ఘ' అనే సినిమా చేస్తుంది. తాజాగా ఈ సినిమా మొదటి షెడ్యూల్ కూడా పూర్తిచేసినట్లు ఆలస్యంగా బయటకు వచ్చింది. ఈ విషయాన్ని రివీల్ చేస్తూ జాన్వీ కొన్ని ఫోటోల్ని పంచుకుంది. 20 రోజులు చిత్రీకరణ పూర్తిచేసినట్లు తెలిపింది. ఇక కథ విషయానికి వస్తే ఇది దేశభక్తి నేపథ్యంలో తెరకెక్కుతోన్న చిత్రం. ఇందులో ఐఎఫ్ ఎస్ అధికారిణి పాత్రలో జాన్వీ నటిస్తోంది. దేశ భక్తి కుటుంబం నుంచి వచ్చిన ఓ మహిళ కథ ఇది. అధికారిణిగా ఉన్నప్పుడు ఆవె ప్రయాణంలో ఎలాంటి సవాళ్లు ఎదురయ్యాయి? ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నారా? వంటి విషయాలు సినిమాలో ప్రధానంగా చర్చించబోతున్నారు. అయితే ఆ అధికారణిని పేరుని మాత్రం ఇంకా రివీల్ చేయలేదు. మరి ఆ రహస్యాన్ని ఏ కారణంతో రివీల్ చేయలే దు? అన్నది తెలియాలి. ఇందులో గుల్షన్ దేవయ్య...రోషన్ మాథ్యూ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం జాన్వీ ఓ తెలుగు సినిమా కూడా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇందులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సరసన నటిస్తోంది. కొరటాల శివ ఈ చిత్రాన్ని 'దేవర' టైటిల్ తో తెరకెక్కిస్తున్నారు.

## "బ్రో" నుండి మై డియర్ మార్కండేయ రిలీజ్ కి రెడీ!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, సుప్రీం హీరో సాయి ధరమ్ తేజ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఫాంటసీ కామెడీ ఎంటర్టైనర్ బ్రో. ప్రముఖ నటుడు, దర్శకుడు సముద్ర ఖని దర్శకత్వం లో తెరకెక్కిన ఈ చిత్రం జులై 28, 2023 న వరల్డ్ వైడ్ గా థియేటర్ల లో రిలీజ్ కాబోతుంది. ఈ చిత్రం రిలీజ్ కి దగ్గర పడుతుండటంతో మేకర్స్ ప్రమోషన్స్ ను వేగవంతం చేయడం జరిగింది. ఇప్పటికే ఈ సినిమా నుండి రిలీజైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం లోని ఫస్ట్ సింగిల్ అయిన మై డియర్ మార్కండేయ రిలీజ్ పై మేకర్స్ సరికొత్త అప్డేట్ ఇచ్చారు. త్వరలో ఫస్ట్ సింగిల్ రిలీజ్ కానున్నట్లు సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. మ్యూజికల్ సెన్సేషన్ థమన్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా పై భారీ అంచనాలు నెలకొన్నాయి.

జై భీమ్

బహుజనులు అంటే ఎవరు?
ఈ దేశం బాగుండాలని కోరుకునే ప్రతి ఒక్క మైనారిటీ SC,ST,BC,OC కులాల్లో ఉన్న ప్రజలందరు బహుజనులే

ఏకైక లక్ష్యం బహుజన రాజ్యాధికారం సాధించడమే

ఆలోచించండి!
▸ 2016 లెక్కల ప్రకారం నేషనల్ శాంపిల్ సర్వే (NSSO) వారు కులాల జనాభా నిష్పతి
▸ BC 41%, SC 20%, ST 9%, OC 30%
▸ ప్రస్తుతం అనుభవిస్తున్న రిజర్వేషన్స్ BC 27%, SC 15.5%, ST 7.5%, OC 50%
ఆలోచించండి!
రిజర్వేషన్ కావాలా? రిప్రజెంటేషన్ కావాలా?
జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్స్ కావాలని ప్రతిపాదిస్తుంది

50% రిప్రజెంటేషన్
మహిళలకు 50% రిప్రజెంటేషన్ (రిజర్వేషన్స్) కల్పించడమే మా ధ్యేయం

బీసీలను సీఎం చెయ్యాలి
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ చెప్పిన మాస్టర్ కీ ని సాధించడమే మా నినాదం
అధిక జనాభా ఉన్న BCని CM చేయాలనేది లక్ష్యం

మనం గెలవాలంటే MAM ను ఆచరించాలి
MAM అంటే
M : ఆశయా లకు, నీకు ,మద్దతు ఇచ్చే వాళ్ళని మెంబర్స్ గా చేసుకోవాలి, నిన్ను ఇష్టపడే వాళ్ళని నాయకుడిగా నామినేట్ చేయాలి
A : నిన్ను నీ కమిటీలను కాపాడటానికి అడ్వకేట్స్ కమిటీని పెట్టాలి
M : నిన్ను ప్రపంచానికి పరిచయం చేసి నాయకుడుగా గెలిపించడానికి ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మీ చేతిలో ఉండాలి

5 లక్షల జనాభా ఉన్న ప్రతి కులం నుండి MLA గా MLC గా ఉండాలని సమర్ధిస్తుంది

కుల రహిత సమాజం
డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోరుకున్న కులరహిత సమాజం కోరకు కులాంతర వివాహం చేసుకున్న వారి పిల్లలకు మరియు కులం వద్దు అనేవారికి సమతా కులం అని నమోదు చేయటానికి మద్ధతు.

శివ భాగ్య రావు బహుజన్, IRS-vrs
నేషనల్ కన్వీనర్

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి (PARS)
జై పూలే జై భీమ్ జై బహుజన్ జై భారత్

Printed, Published & Owned by : Sajja Dhananjaya Sarath, Printed at : Apsara Printing Works, 3-2-814, Near Manjeera Lodge, Chappal Bazar, Hyderabad - 27, Published at : 6-2-29/3/13, 3rd Floor (Part 'A'), Doulat Plaza, Lakdikapul, Khairatabad Main Road, Hyderabad - 4. Editor : Sajja Dhananjaya Sarath, RNI: TELTEL / 2017 / 73383, email:editor.prajapalana@gmail.com,prajapalana2017@gmail.com Phone:040-23233989